తీన్మార్
తెలుగు దినపత్రిక

# వ్యవస్థల్ని పని చేయనివ్వండి

ప్రియమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీని సాధించిన తర్వాత రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కేవలం రెండు వారాలే అయినందున రోజువారీ పాలనా వ్యవహారాలపై పూర్తి స్థాయిలో పట్టు సాధించడానికి మీకు మరికొంత సమయం పట్టవచ్చు. మీ మంత్రులలో చాలా మంది ఇంకా బాధ్యతలు స్వీకరించలేదు. అలాగే అధికారిక బదిలీలు, పోస్టింగులు పూర్తికాలేదు. మొదటి అసెంబ్లీ సమావేశాలు ఇంకా కొనసాగుతున్నాయి. పదవి లో స్థిరపడేందుకు మీకు మరికొంత సమయం పడుతుందని మాకు తెలుసు. తెలంగాణలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ప్రజావాణి పేరిట ప్రజలను తరచు నేరుగా కలుసుకోవడం వంటి మీ తొలి అడుగులు ప్రజల ఆదరణ చూరగొన్నాయి. సీనియర్ జర్నలిస్టుగా మూడు దశాబ్దాల అనుభవంలో హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని, మన కేబినెట్ వ్యవస్థను సమీపం నుంచి గమనించిన వ్యక్తిగా మన అధికార యంత్రాంగం లేదా వ్యవస్థలు స్వతంత్రంగా పని చేయడానికి అనుమతించాలన్నది నా భావన. మన కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థవంతమైనది, అప్రమత్తంగా వ్యవహరించేది. చాలా మంది అధికారులు ప్రజలకు అండగా ఉంటారు. సామాన్య ప్రజలలో వీరి పట్ల ఉన్న భావనకు ఇది పూర్తి భిన్నమైన వాస్తవం. చాలా సందర్భాలలో మన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర రాజకీయ ప్రతినిధులు కార్యనిర్వాహక విభాగం విధి నిర్వహణకు అడ్డంకులు సృష్టిస్తుంటారు. ఉదాహరణకు ప్రతి సంవత్సరం టీచర్లు, నర్సులు, డాక్టర్లు, ఇతర సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతుంటుంది. అయితే ముఖ్యమంత్రి లేదా మంత్రుల స్థాయిలో మన రాజకీయ నాయకత్వం తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించుకోవడానికో లేక తమ వారికి ప్రయోజనాలు చేకూర్చడానికో నిధుల లేమి సాకుతో ఈ నియామక ప్రక్రియకు అవాంతరాలు సృష్టిస్తుంటారు. మీతో ఒక విషయం పంచుకోవాలి. కొణిజేటి రోశయ్య దుర్బలుడిగా లేక వేగంగా నిర్ణయాలు తీసుకోలేని వ్యక్తిగా లేక సుపరిపాలనలో అసమర్థుడిగా మనమంతా భావిచేవారం. కాని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో డిఎస్‌సి (డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీస్) ద్వారా టీచర్ల నియామకం జరిగింది. ఇది మీకు ఎలా సాధ్యమైందని మేము ప్రశ్నించగా.. అదో నిరంతర ప్రక్రియ. నేను చేయడానికి ఏమీ ఉండదు అని ఆయన సూటిగా జవాబిచ్చారు. పరిపాలనకు ఇదే సారాంశం. ఇతర ఉద్యోగ నియామకాలకూ ఇదే సమాధానం వర్తిస్తుంది. ఇటీవల ఇచ్చిన మీ ఇంటర్వ్యూలలో మీరు ఇలా అన్నారు (నేను ఓ టీమ్ లీడర్‌ని, ఒక రకంగా చెప్పాలం గుంపు మేస్త్రీని). విషయపరిజ్ఞానం ఉన్న నిపుణుల చేత పని చేయించడమే నా బాధ్యత. ముఖ్యమంత్రిగా ఇదే సరైన దృక్పథం.ప్రతి విషయంలో మీ ప్రమేయం ఉండడం, మొత్తం భారాన్ని ముఖ్యమంత్రిగా మీరే మోయడం తగదు. అయితే కొందరు పిరికి లేదా అవకాశవాద అధికారులు తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి తాము తీసుకోవలసిన నిర్ణయాలను సైతం ముఖ్యమంత్రికే వదిలేస్తుంటారు. ఇది వాంఛనీయం కాదు. మన శాఖల విషయమే తీసుకోండి. వర్షాకాలం ప్రారంభానికి ముందే వ్యవసాయ శాఖ విత్తనాలు, ఎరువులు, ఇతర ముడి పదార్థాల కోసం ముందుగానే ప్రతిపాదనలు పంపుతుంది. ముఖ్యమంత్రి కార్యాలయం లేదా మంత్రి కార్యాలయం వద్ద జరిగే జాప్యం కారణంగా ఫైళ్లు కదలకపోవడం మనం చూస్తుంటాం. ఫైలుపై మంత్రి సంతకం చేయని కారణంగా ఒక క్రీడాకారుడు అంతర్జాతీయ ఈవెంట్‌లో పాల్గొనేందుకు స్కాలర్ షిప్ కోసం ఎదురు చూస్తుంటాడు. మంత్రి వేరే పనులలో బిజీగా ఉన్న కారణంగా మందుల కొనుగోలుకు సంబంధించిన ఫైలు కోసం ఆరోగ్య శాఖ ఎదురు చూస్తుంటుంది. వచ్చిన ఫైళ్లను వేగంగా పరిష్కరించడానికి బదులు ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియకు ముఖ్యమంత్రి కార్యాలయం లేదా మంత్రుల కార్యాలయాలు అడ్డంకులు సృష్టిస్తున్న ఉదంతాలు అనేకం ఉన్నాయి. సమగ్ర సమాచారం లేదా వివరణ కోసం ముఖ్యమంత్రి లేదా మంత్రుల బల్లల మీద పేరుకుపోయిన వందలాది ఫైళ్లను మనం చూస్తున్నాం. అయితే ఇటువంటి ఫైళ్లు కింది స్థాయిలోనే పరిష్కరించేలా చొరవ చూపాలి. ఉదాహరణకు ఏజెన్సీ ప్రాంతాలలో మెడికల్ అంబులెన్సుల ప్రారంభానికి సంబంధించిన ఫైలును స్థానిక అధికారులైన ఆర్‌డిఓ లేక కలెక్టర్లే పరిష్కరించేలా చూస్తే మీపైన భారం తగ్గుతుంది. ముఖ్యమంత్రి బాహుబలి కానక్కర లేదు ముఖ్యమంత్రి రాష్ట్ర కార్యనిర్వాహక వ్యవస్థకు అధిపతి. మన కేబినెట్ వ్యవస్థలో ముఖ్యమంత్రి కూడా మంత్రులలో ఒకరే. ముఖ్యమంత్రి బాహుబలి కానవసరం లేదు. గత ముఖ్యమంత్రులు కొందరు చేసిన కృషి వల్ల రాష్ట్రంలో ఏది జరిగినా దానికి ముఖ్యమంత్రే కారణమన్న భావన ప్రజలలో ఏర్పడింది. అంతా సవ్యంగా సాగుతున్నంత వరకు ఏ సమస్యా లేదు. కాని, జరగరానిది జరిగినప్పుడు మాత్రం తన బాధ్యత లేనప్పటికీ నిందను ముఖ్యమంత్రే మోయాల్సి వస్తుంది. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రిని కలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుంది. తమ పని జరిగినా జరగకున్నా ముఖ్యమంత్రిని కలసి తమ సమస్యలు చెప్పుకోవాలని ప్రజలు కోరుకుంటారు. గతంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఢిల్లీలో ప్రజలను నేరుగా కలుసుకునే వారు. అయితే భద్రతా కారణాల రీత్యా ప్రధాన మంత్రులు ప్రజలను కలుసుకునే ఆనవాయితీ నిలిచిపోయింది. కొద్ది మంది మినహాయిస్తే మన దేశంలో చాలా మంది ముఖ్యమంత్రులు ప్రజలకు అందుబాటులోనే ఉంటారు. కర్నాటక, మహారాష్ట్ర, ఒడిశా, బీహార్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి చాలా రాష్ట్రాలలో ముఖ్యమంత్రిని కలుసుకోవడం అన్నది ఒక సమస్యే కాదు. అయితే ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అదో సమస్యగా మారిపోయింది. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ దొరకడం దుర్లభంగా మారింది. ప్రజలను కలుసుకోవడం వల్ల సమయం వృథా అవుతుందని భావించే ముఖ్యమంత్రుల అభిప్రాయం సహేతుకమే కావచ్చు. ప్రతి ఒక్కరినీ కలుసుకోవడం వల్ల దళారులు లేదా లాబీయిస్టులను ప్రోత్సహించినట్లవుతుందని కొందరు ముఖ్యమంత్రులు భావిస్తుంటారు. పరిపాలన సవ్యంగా సాగుతుంటే ఇక ప్రజలను ముఖ్యమంత్రులు కలుసుకోవలసిన అవసరం ఏమిటని వారు ప్రశ్నిస్తుంటారు. అందులో నిజం కూడా ఉండవచ్చు. అయితే ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల దీర్ఘకాలంలో రాజకీయంగా ఎదురు దెబ్బ తగలవచ్చు. పైగా తాము ఇష్టపడని దళారులు లేదా లాబీయిస్టులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఆ ముఖ్యమంత్రులకు ఏర్పడవచ్చు.

# బీర్ల ప్రభుత్వ విప్ నియామకంతో
# రాజపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

రాజపేట, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్ గా నియమించడంతో శుక్రవారం రాజపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజాపేట లోని మహాత్మా గాంధీ కూడలి వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు చెబుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఐరేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడగ పెంటయ్య, నిమిలా కేదారి, బొద్దుల నగేష్, సిల్వేరు బాలరాజ్, రాంజీ నాయక్, గౌర బక్కయ్య, విట్టల్ నాయక్, యువజన నాయకులు రంగ నరేష్, సిపిఎం నాయకులు చిక్కుల లింగం, బూరుగు శ్రీనివాస్ గౌడ్, ఎర్రగుంట అనిల్, బీరయ్య, వెంకటేష్, మహిళా నాయకులు ఠాకూర్ విజయ



భాయ్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాల సుమలత ఉప్పలయ్య, కొక్కొండ సిద్దులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనితో గ్రామ అభివృద్ధి

**– సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి**



రాజాపేట, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయని రాజాపేట మండలం, జాల గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే పండ్ల తోటలు, కాలువలు అభివృద్ధి గట్లు వేయుట కంపు చెట్లను తొలగించుట తదితర పనుల కోసం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను ఉపాధినములను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లా రాష్ట్ర స్థాయిలో గ్రామాన్ని గుర్తించారు. ఇట్టి అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ఐకమత్యంతో అభివృద్ధికి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, కనుకయ్య, సుశీల, మొగిలి వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బర్మ కవిత, కరోబార్ నరసింహులు గ్రామంలోని మహిళా సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, కార్యదర్శి ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలిక శిశు సాధరకత క్లబ్ లు ఏర్పాటు

**– అవగాహన కార్యక్రమాలు చేపట్టే ఏర్పాట్లు**

**– జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు అయన సంబంధిత అధికారులతో సమావేశమై బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటు, కార్యక్రమాలపై సమీక్షిస్తూ జిల్లాలో 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయాలు, మోడల్ పాఠశాలల్లో బాలికా శిశు సాధికారత క్లబ్బులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక సాధికారత క్లబ్బులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్ గా, మహిళా టీచర్ గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ గా ఉంటారని, 10 నుండి 12 మంది బాలికలు మెంబర్స్ గా ఉంటారని, ఒక డాక్టర్, ఒక మహిళా కానిస్టేబుల్ లేదా షీ టీం ఉంటారని తెలిపారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందికర






పిల్లల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం, వారికి ఇబ్బందికరమైన పరిస్థితులు రాకుండా అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని, బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల వివరించాలని, బాలికలకు ఏర్పడే సమస్యల పట్ల ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలిగించాలని తెలియజేస్తూ జెండర్, జీవన నైపుణ్యాల పట్ల అవగాహన కలిగించాడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ తెలిసేలా ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసిపి వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ నిర్మల జ్యోతి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాజుల పైసలు రాళ్ళ పాలు...
# అన్నట్లుగా వ్యవహరిస్తున్న రైస్ మిల్లర్లు

**– ప్రజాధనాన్ని వృధాచేస్తున్న చోద్యం చూస్తున్న పౌరసరఫరాల అధికారులు**

**– రైస్ మిల్లర్లు ధాన్యాన్ని తీసుకోని రక్షణ గాలికి వదిలేస్తున్నారు**

**– మిల్లర్లను గాడిలో పెట్టి తూచా తప్పకుండా నిబంధనలను అమలు చెయ్యాలి..**





రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): తంగళ్ళపల్లి మండలం, సారంపల్లి గ్రామంలో శ్రీనివాస మద్రాన్ రైస్ మీల్ లో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న వడ్లకు రక్షణ లేకుండా నేలపాలు చేస్తున్నట్లు, వడ్లను కాపాడి బియ్యాన్ని పట్టించి గవర్నమెంట్ కి ఇవ్వాల్సింది ఒకవేళ ఇస్తాం అని అంటే అంటే పాడైన ధాన్యాన్ని మరపట్టి పేదలకు పంచె బియ్యం అని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నవైనం. స్వంత వ్యాపారాన్ని ముందుపెట్టుకొని ప్రభుత్వా దాన్యాన్ని వర్షానికి తడుపుతూ తుట్టెలు కట్టించి,మొలకలు వచ్చినకుడా పట్టించుకోకుండా ప్రజాధనాన్ని వృదా చేస్తున్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎమ్మార్ కి తగిన సమయానికి బియ్యం ఇస్తారో లేదో చూడాలి. గతంలో కూడా రైతులవద్ద నుండి వడ్లకోనుగోలు కేంద్రలతో కొనుగోలు చేసి తాలు, పొల్లు,రంగు,తేమ అంటూ క్వింటాలుకు 3 నుండి 5 కిలోలు ఎక్కువగా తూకం వెయ్యాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హుకుం జారీ చేసి ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగా తూకం వేపిస్తూ రైతులను ముంచుతుంటే ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులుసైతం జిల్లాలో కూడా ఉన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన అన్నదాతలతో ఇష్టానుసారంగా మాట్లాడినవైనం గతంలో చోటుచేసుకున్నది. దాదాపు వేళా క్వింటాళ్లకు రైతులకు నష్టం కలిగించిహా ఇటు రైతులకు నష్టాన్ని కలిగించి మళ్ళీ ప్రభుత్వ ధాన్యాన్ని వర్షానికి తడుపుతూ తుట్టెలు కట్టేదాక సరైన తాడిపత్రి కప్పకుండా ఇష్టానికి వదిలేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది జిల్లా పౌరసరఫరాల అధికారులు వెంటనే చర్య తీసుకొని పాడైన ధాన్యాన్ని తీసేసి మిగతా ధాన్యాన్ని సురక్షితంగా చెయ్యవల్సిందిగా గ్రామస్థులు కొరుతున్నారు. ఇచ్చిన వడ్లను మరపట్టి నిర్ధేశించిన బియ్యాన్ని ఇవ్వకపోగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ రైస్ ని అక్రమంగా కొనడం ద్వారా అక్రమార్కులకు విద్యనేర్పుతున్నట్లుగా చేస్తూ లోటు తీర్చడానికి కూడా ముందు వరుసలో ఉంటమని చెప్పకనే చేప్తున్నారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన సన్మానం



**– సన్మానించిన రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాండవుల భాను ప్రకాష్ గౌడ్**

రాజాపేట, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): రాష్ట్ర రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శుక్రవారం హైదరాబాదులో రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాండవుల భాను ప్రకాష్ గౌడ్ పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఆయనతోపాటు గౌడ సంఘం నాయకులు రాజు గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.


# బీర్ల ఐలయ్యకు ప్రభుత్వ విప్ ఇవ్వడం హర్షనియం

**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు**



ఆలేరు, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): ఇటీవల ఆలేరు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన బీర్ల ఐలయ్యకు ప్రభుత్వం ప్రభుత్వ విప్ గా పదోన్నతి కల్పించడం హర్షనీయమని మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు హర్షం తెలియజేశారు. ఈ సందర్భంగా కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిర్లా ఐలయ్యకు ప్రభుత్వ విప్ కేటాయించడంతో ఆలేరు నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

# మాజీ మంత్రి మోత్కుపల్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**– ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన మోత్కుపల్లి నరసింహులు**

రాజపేట, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులను శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హైదరాబాద్ బేగంపేటలోని తన నివాస గృహంలో కలిసి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఐలయ్యకు మోత్కుపల్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ఎన్నికయ్యారు. ఆయనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను విప్ లుగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్ గా అపాయింట్ చేశారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ విప్ గా నియామకం కావడంతో తమకు నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి బీర్ల ఐలయ్య శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# కేంద్రీయ విశ్వవిద్యాలయ 60వ ఆవిర్భావ వేడుకలు

**– గ్రాండ్ పేరెంట్స్ వేడుకలు**







భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): కేంద్రీయ విద్యాలయ –భువనగిరి నందు కేంద్రీయ విద్యాలయ 60 వ ఆవిర్భావ దినోత్సవం మరియు గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.చంద్రమౌళి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పిల్లల గ్రాండ్ పేరెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రమౌళి, స్కూల్ యొక్క చరిత్ర గురించి మరియు పిల్లల పెంపకంలో గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# సీఎంసీ ని సందర్శించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్



డిచ్ పల్లి : డిచ్పల్లిలోని సీ.ఎం.సీ మెడికల్ కళాశాల ను శుక్రవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ రెంజ్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ లు సందర్శించారు. సమీప భవిష్యత్తులో జరుగనున్న నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు అనువైన భవనాలను పరిశీలించడంలో నిమగ్నమయ్యారు. తాజాగా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డిలతో కలిసి శుక్రవారం మరోమారు ఈ కళాశాలను సందర్శించారు. ఓట్ల లెక్కింపు, ఈవీఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఈ కళాశాల భవనంలో నెలకొని ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, వాటి గురించి సీ.పీ, అదనపు కలెక్టర్లతో చర్చించారు. అంతకుముందు డిచ్పల్లిలోని సీ.ఎం.సీ కళాశాలను సందర్శించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అందుబాటులో ఉన్న అనువైన గదులను పరిశీలించారు. ఇదివరకు 2014 జమిలి ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సీ.ఎం.సీ కళాశాలలోనే నిర్వహించడం జరిగిందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉన్నందున సీ.ఎం.సీ భవన సముదాయంలోని పలు గదులు నిర్వహణపరమైన లోపాలతో కూడుకుని ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని శుభ్రం చేయించి కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ లకు ఈ భవనం ఏమేరకు ఉపయోగపడుతుందో అన్ని విధాలుగా పరిశీలన జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర బిసి సంక్షేమ రోడ్డు రవాణా శాఖ మంత్రికి సన్మానం

**– కొత్తకోట మదనాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**– కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్**
**– దేవరకద్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ గురుస్వామి**





దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు కె. నాగరాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "తెలంగాణా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ & రోడ్డు రవాణా శాఖ మంత్రి" శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్" న కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతాకు ముందు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు ని సన్మానం కార్యక్రమాములో మంత్రివర్యులు కు ఆశ్శీస్సులు అందించిన దేవరకద్ర నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ గురుస్వామి మదనాపురం వారి బృందం హాజరైనారు.

# అంతటి బాలస్వామికి డాక్టరేట్ ప్రదానం



డిచ్ పల్లి : తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయనశాఖలో అంతటి బాలస్వామికి పిహెచ్.డి. డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు.
డాక్టర్. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి పర్యవేక్షణలో అంతటి బాలస్వామి "తెలుగులో షష్టిపూర్తి సంచికలు – పరిశీలన" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి తెలంగాణ యూనివర్సిటీ కి సమర్పించారు. దీనికి సంబంధించిన ఓపెన్ వైవా – వోస్ (మౌఖిక పరీక్ష) ను శుక్రవారం ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలోని హ్యూమానిటీస్ సెమినార్ హాల్ లో నిర్వహించారు.ఎక్స్ టర్నల్ ఎగ్జామినర్ గా ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లోని తెలుగు శాఖలో ప్రొఫెసర్ డాక్టర్. సాగి కమలాకర శర్మ విచ్చేసి సిద్ధాంత గ్రంథంపై పలు ప్రశ్నలు అడిగి పరిశోధకుడి నుంచి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సిద్ధాంత గ్రంథం అనుభవజ్ఞులైన వ్యక్తుల జీవిత పాఠాలను వెలుగులోకి తెచ్చి సామాజిక సాంస్కృతిక వ్యక్తిత్వ నిర్మాణానికి బాటలు వేస్తాయని అన్నారు. ఈ వైవా – వోస్ కు ఆర్ట్స్ డీన్ ఆచార్య వి. త్రివేణి చైర్మన్ గా వ్యవహరించారు. విభాగాధిపతి ప్రొఫేసర్ కె. లావణ్య, ప్రొఫెసర్ డాక్టర్ పి. కనకయ్య, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరతి, కంట్రోలర్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, డాక్టర్. లక్ష్మణ చక్రవర్తి తదితర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**– సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ**




డిచ్ పల్లి : తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల సమావేశమందిరంలో సైబర్ సురక్షిత– జాతీయ భద్రతా అనే అంశం పై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ పాల్గొని మాట్లాడుతూ మితిమీరిన స్మార్ట్ ఫోన్ల వినియోగం అలవాటుగా మారి, వ్యసనంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ఇది శరీర ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని , మానసిక చికాకులు, మనోవ్యాదులు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ముకుంద పాషా మాట్లాడుతూ ఫోన్ ను కేవలం మాట్లాడడం కోసం మెసేజ్ చేయడం కోసం ఇంటర్నెట్ లో అవసరమైనది సర్చ్ చేయడం కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. కానీ మధ్యలో సోషల్ మీడియా వచ్చి పూర్తి స్థాయిలో మన పై ఆధిపత్యం చెలాయిస్తుందని, రోజు సోషల్ మీడియా కోసం 5 నుంచి 8 గంటల సమయం కేటాయిస్తున్నారని ఇటీవలి సర్వే లు పేర్కొన్నాయన్నారు. అవసరం లేని యాప్ లను అప్లోడ్ చేసుకొని సైబర్ మోసాలకు గురికావొద్దని సూచించారు. ఈ సైబర్ నేరవాళ్ళు ఫోన్ చేసి మీకు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఇంత అమౌంట్ మీకు అకౌంట్లోకి వస్తుందని నమ్మబలికి ఓటిపి సెండ్ చేయాలని అడిగి 15 నిమిషాల తర్వాత మీ అకౌంట్ లోకి 50,000 లేదో లక్ష రూపాయలు వస్తుందని మోసం చేస్తారని హెచ్చరించారు . సైబర్ నేరాల బారిన పడిన విద్యార్థిని,విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని అలా చేసుకోకూడదని మనో ధైర్యం పెంచుకొని పోలీసులను సంప్రదించాలని సూచించారు. మీకు సైబర్ నేరగాళ్లకు సంబందించిన సమస్య వస్తే వెంటనే ఈ నెంబర్ కు 1930 కాల్ చేస్తే మా సిబ్బంది అన్నివిధాలా మీకు సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఐ మహేష్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ అరతి. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి, అధ్యాపకులు అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ సంపత్, అకాడమిక్ ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ అతిక్ సుల్తాన్ గోరి, డాక్టర్ సంపత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



పెద్దకొడప్ గల్ : పెద్ద కొడపగల్ మండలంలోని శుక్రవారం నాడు లింగంపల్లి, విట్టల్ వాడి , విఠల్ వాడి తాండా, పోచారం తాండా,తలబ్ తాండా, శీవ్వ పూర్, సవార్గాం లిగంపల్లి,గ్రామ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు రైతు వేదికలో పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్దతులు, సాంకేతికతపై శిక్షణ కార్యక్రమం మరియు క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ పులుగము రాజు మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ పద్ధతుల పైన రైతులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.
రైతులు రసాయన పద్ధతులు తగ్గించి పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలని తెలియజేశారు .జీవ సంబంధిత ఎరువులైన పిఎస్బి, నానో యూరియా, నానో డిఏపి, వెస్ట్ డీ కంపోజర్,వంటిని వాడటం వలన వాతావరణ కాలుష్యం జరగకుండా, పంట అభివృద్ధికి ఏ విధంగా దోహద పడతాయని ఇలాంటి అంశాల గురించి వివరించారు. రైతులు భూసార పరీక్షల ద్వారా అందించిన ఫలితాల ప్రకారం ఎరువులు వేసుకోవాలని తెలిపారు. అధికంగా ఎరువులు ఉపయోగించడం ద్వారా భూసారం దెబ్బతింటుందని, రైతు సేంద్రీయ ఎరువులు ఉపయోగించి భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులకు యాజమాన్య పద్ధతులు పైన సలహాలు ఇవ్వటం జరిగింది.అలాగే ఏఈఓ మాధవి మాట్లాడుతూ రైతులు అధికంగా ఎరువులు వేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు పెరగడమే కాకుండా వాతావరణం దెబ్బతింటుందని కావున రైతులు సిఫారసు మేరకు ఎరువులు వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.అలాగే ఉద్యనవన శాఖ అధికారి రామకృష్ణ గారు మాట్లాడుతూ ఉద్యనవన పంటలకు, కూరగాయల సాగుకు, పండ్ల తోటలకు సంబంధించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి నిర్విరామ కృషి చేస్తాను



ఆర్మూర్ : తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు జక్రాన్పల్లి ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షునిగా ఎర్రోళ్ల గంగామోహన్ ను నియమించినట్టు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ అధ్యక్షులు బట్టు స్వామి శుక్రవారం తెలిపారు .ఎన్ఆర్ఐ ఉపాధ్యక్షులు గురాయి రాజేంధర్ ఎన్ఆర్ఐ కువైట్ ఉపాధ్యక్షులు గున్నల విక్రమ్ ఎన్ ఆర్ ఐ బాల్కొండ మండల అధ్యక్షుడు ఓరుగంటి మల్లన్న ఆధ్వర్యంలో నియామకం జరిగినట్టు తెలిపారు.
ఈ సందర్భంగా ఎర్రోల్ల గంగామోహన్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఆర్ఐ అధ్యక్షులు ఉపాధ్యక్షుల వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని బిసి ఎన్ఆర్ఐ లకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటానని ఎల్లవేళలా BC సంక్షేమ సంఘం కోసం పాటుపడతారని ఎర్రోల్ల గంగామోహన్ తేలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీసీ అధ్యక్షులు బట్టు స్వామి ఉపాధ్యక్షులు గురాయి రాజేంధర్ ఎన్ ఆర్ ఐ కువైట్ ఉపాధ్యక్షులు గున్నల విక్రమ్ ఎన్ ఆర్ ఐ బాల్కొండ మండల అధ్యక్షుడు ఓరుగంటి మల్లన్న ఎన్ ఆర్ ఐ బీసీ సభ్యులు మున్ను స్వామి రాజశేఖర్ జనా నయప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ మంత్రిని నియమించాలి

**– పిడిఎస్ యూ కన్వీనర్ నరసింహ**





భీంగల్ : తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ విద్యాశాఖ మంత్రిని నియమించాలని పి డి ఎస్ యూ మండల కన్వీనర్ ఎం.నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయేది పరీక్షల కాలం, టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలతో పాటు ఎంసెట్, సీపీగెట్ తదితర ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. విద్యాశాఖ అనేది చాలా పెద్ద డిపార్ట్మెంట్ అని రాష్ట్రంలో దాదాపు 41 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, అందులో దాదాపు 59 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ కాలేజ్ లలో లక్షలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కాబట్టి రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. ఈ శాఖ ఇంకా సీఎం గారి వద్దనే ఉందని, ఒక పూర్తి స్థాయి మంత్రిని కేటాయించి, నిత్యం విద్యార్థుల సమస్యల పట్ల ఆరా తీయాలని అన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులను కొత్త ప్రభుత్వం కట్టడి చేయాలని అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అదే విధంగా చాలా పాఠశాలల్లో, కళాశాలల్లో టీచర్స్, లెక్చరర్ ల కొరత ఉందని, తద్వారా విద్యార్థులకు పాఠ్యంశాలు బోధించేందుకు చాలా ఇబ్బంది అవుతుందని అన్నారు. విద్యార్థుల చదువు ముందుకు సాగడం లేదు. రోజు రోజుకు విద్యా వ్యవస్థ భ్రష్టు పడుతుందని, సరైన విద్యాశాఖ మంత్రిని నియమించి రాష్టం లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అనిల్, భాను, మహేందర్, సాయి తేజ పాల్గొన్నారు.

# మై భారత్ పోర్టల్ ప్రారంభం

**– యువత ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర, ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మైభారత్ పోర్టల్ ను ప్రారంభించారు. ఈ పోర్టల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆజాద్ ఇక అమృత మహోత్సవము నుంచి, 2047 అమృత్ కాల్ లోకి వెళ్ళుటలో భాగంగా ఈ యొక్క పోర్టల్ ను లాంచ్ చేశారు. ఈ యొక్క పోర్టల్ యందు యువతకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక నైపుణ్యత అంశాలు, క్యారియర్ గైడెన్స్ మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందులో పొందుపరచడమైనది. ఇది యువతకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కావున జిల్లాలోని యువతీ యువకులు, విద్యార్థిని విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, వారి యొక్క మొబైల్ నెంబర్ ద్వారా ఈ క్రింది పోర్టల్ యందు రిజిస్టర్ కాగలరని తెలియజేయడమైనది.
https://mybharat.gov.in ఓపెన్ చేసి నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజధాని అంశంపై సుప్రీంలో విచారణ



దిల్లీ: ఏపీ రాజధాని అమరావతి పై దాఖలైన పిటిషన్ల విచారణ అంశం సుప్రీంకోర్టు లో ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరితగతిన విచారించాలని జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ ఈ కేసులో తమకు న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి 27న అందాయని పేర్కొన్నారు. ఆరోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణ జరగనందున తమకు ఇప్పటి నుంచి కనీసం 2 వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. రైతుల తరఫు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవా దులు సమర్థించారు. ఇరుపక్షాలు ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. ఆలోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. మరోవైపు ప్రభుత్వం కూడా ఆలోపు సమా ధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు గతేడాది మార్చి 3న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలంగా పలువురు రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై గతేడాది నవంబరు 28న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నాడు కేసు విచారణను జనవరి 31కి వాయిదా వేశారు.

# ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



మొవ్వ:రంగుమారిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపికౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు,స్థానిక సంఘ నేతలతో కలిసి మొవ్వ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పంట పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో ధాన్యపు రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంఘ నేతలతో తమగోడు వెళ్ళబోసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. దీంతో చలించిన నేతలు అండగా ఉంటామని రైతులకు ధైర్యం చెప్పి ముందుకు సాగారు. పంట చేతికివచ్చె అదునులొ కురిసిన వర్షాల భారి నుంచి పంటను కాపాడుకునేందుకు ఉన్న వనరులతో రైతులు ప్రయత్నాలు చేసినా పంట నాణ్యత కోల్పోయిందని హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. రైతులకు భరోసా లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో మిల్లర్లు చెప్పిన ధరకు ధాన్యం తెగనమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాయ శాతం తెలుసుకునేందుకు మినీ మిల్లింగ్ మిషన్లు ఆర్‌బికెలలో ఏర్పాటు చేసి మిల్లరు ప్రమేయంలేకుండా అక్కడే ధర నిర్ధారణ చేయాలన్నారు. గత ప్రభుత్వాలు 15 శాతం వరకు పాయ ఉన్నా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాయ శాతాన్ని 25 శాతానికి పెంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం మండల నాయకులు వడ్డి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు, జూదం, క్యాసినోలకు మంత్రిత్వ శాఖ : టిడిపి



వినుకొండ : సంక్రాంతి సందర్భంగా విశాఖ నుండి విజయనగరం వరకు వందల ఎకరాల్లో పెద్దపెద్ద గుడారాలు ఏర్పాటుచేసి జూదాలు, క్యాసినోలు ప్రోత్సహించి రూ.కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దండుకుంటున్నారని టిడిపి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చెత్త పన్ను, ఇంటి పన్ను, జూదం, క్యాసినోలపై ఒక మంత్రిని పెట్టేలా ప్రభుత్వ తీరు ఉందన్నారు. కల్తీ మద్యం ద్వారా ప్రజారోగ్యంతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెలగాట మాడుతోందని, పిచ్చి బ్రాండ్ల మద్యం తాగి ప్రాణాలా మీదకు తెచ్చుకో వద్దని ప్రజలను కోరారు. పంటలకు మద్దతు ధరల్లేక రైతులు అప్పుల్లో కూరుకుపోయారని, వీరిని ఆదుకోకుండా ప్రభుత్వం మోసం చేస్తోందని, ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు నిధులివ్వడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సొంతూరైన శావల్యాపురం మండలం వేల్పూరులో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను పోలీసులు మైకు అనుమతులు లేవనే సాకుతో అడ్డుకోవడం దుర్మార్గమని జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. టిడిపి ఆధ్వర్యంలో ఉత్సవాలను సంతోషంగా నిర్వహిస్తుంటే జీర్ణించుకోలేని వైసిపి ఉద్దేశపూర్వకంగా పోలీసులు అడ్డుపెట్టుకొని ఆపివేయించిందని ఆరోపించారు. వైసిపి కార్యక్రమాలకు అడ్డురాని నిబంధనలు టిడిపి కార్యక్రమాలకు వచ్చాయా? అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, జె.గోవిందు నాయక్, పి.దాసయ్య, ఆర్.వీరంజనేయరెడ్డి, ఎ.కాసింపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృతా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి..

నంద్యాల :20 వ తేది న జరగబోయే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశనీ జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు జే లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు అదే విధంగా ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలంగాణ ఎంపీ- ఏపీ హత్ సే హత్ జోడో యాత్ర ఇంఛార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఏఐసీసీ కార్యదర్శి సిడి మేయప్పాన్ ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ లు హాజరు అవుతున్నారని తెలిపారు.నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు , జిల్లా ప్రధాన కార్యదర్శులు , కార్యదర్శులు , మండల అధ్యక్షులు , అనుబంధ విభాగాల అద్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం లో దొరపల్లి బ్రిడ్జి నందు జరిగిన ప్రమాదం లో మరణించిన వారి కుటుంబాలకు 40 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,తక్షణమే దొరపల్లి, మల్లంపల్లి,లక్ష్మీ పల్లి, బొంతిరల్ల , గ్రామాలకు వెళ్ళడానికి అండర్ పాస్ బ్రిడ్జి లేదా సబ్ వే ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కపడలాని కమీషన్లకు కక్కృతి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడోదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బండి ఆత్మ కూరు మండలంలో బాలశౌరి అనే జర్నలిస్ట్ పై వైయస్ఆర్సీపీ నాయ కులు దాడిచేసిన



ఘటన చాలా దుర్మార్గమైన చర్యని ఈ దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ బోరుకు సంబంధించిన మెటీరియల్ ను కొందరు వ్యక్తులు తీసుకెళ్తంటే ప్రశ్నించేందుకు విలేకరిపై దాడి చేయడమంటే ఎవరు ప్రశ్నించకూడదనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడు తున్నారనిఅన్నారు. వెంటనే ఎస్పీ డిఎస్పీ జోక్యం చేసుకొని విచారణ చేపట్టి దాడి చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాల శౌరి ని లక్ష్మి నరసింహ పరామర్శించారు.

# స్థానిక ఎన్నికలపై తొలగని అడ్డంకులు



గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 3 మున్సిపాల్టీలకు మంగళగిరి–తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు ఎప్పటికి జరుగుతాయన్నది ఆయా ప్రాంత వాసులకు అంతుబట్టడం లేదు. 2021లో మార్చిలో గుంటూరు కార్పొరేషన్ సహా మరో ఆరు మున్సిపాల్టీలకు ఎన్నికలు జరిగాయి. 2022 ఏప్రిల్‌లో జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు మాత్రం 2022 సెప్టెంబరులో వెలువడ్డాయి. పెండింగ్‌లో ఉన్న గురజాల, దాచేపల్లి నగర పంచాయతీలకు 2021 అక్టోబరు 15న ఎన్నికలు నిర్వహించారు. ఇదే సమయంలో స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించారు. కానీ పొన్నూరు, బాపట్ల, నర్సరావుపేట మున్సిపాల్టీలకు మంగళగిరి – తాడేపల్లి కార్పొరేషన్‌కు ఎన్నికలు ఇంకా నిర్వహించలేదు. తుళ్లూరు మండలాన్ని మున్సిపాలిటీగా మార్చాలనే ప్రతిపాదనతో ఈ మండలంలో ఎన్నికలు జరగలేదు. రాజధాని ప్రాంతంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోలేకపోయారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 57 జెడ్‌పిటిసిలకు గాను 54కు ఎన్నికలు జరిగాయి. తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరు జెడ్‌పిటిసి స్థానాలకు 2020లోనే నోటిఫికేషన్ ఇవ్వలేదు. తరువాత మంగళగిరి, తాడేపల్లి పట్టణాలు, పలు గ్రామాలు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని 21 గ్రామాలను కలిపి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌లో 50 డివిజన్లు చేయాలని అధికారులు ఇప్పటికే ప్రతిపాదించారు. హైకోర్టు స్టే ఉత్తర్వులతో ఈ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగలేదు. పొన్నూరు, బాపట్ల, నర్సరావుపేట మున్సిపాల్టీల్లో పరిసర గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ కూడా పలువురు కోర్టును ఆశ్రయించారు. మూడు మున్సిపాల్టీలకు కూడా ఎన్నికలు నిర్వహించలేదు. మొత్తం మీద ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు మునిసిపాలిటీలు,మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌లో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నదీ ప్రశ్నార్ధకంగా మారింది.మరోవైపు రాజధాని ప్రాంతంలో మొత్తం 29 గ్రామాలు ఉండగా ఏడు గ్రామాలు మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్ విలీనం చేయగా తుళ్లూరు మండలంలోని 19, మంగళగిరి మండలంలోని మూడు గ్రామాలు కలిపి అమరావతి మెట్రోపాలిటన్ నగరంగా రూపొందించాలని 2021లో ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రతిపాదనను 22 గ్రామాల వారు వ్యతిరేకించారు. గతేడాది సెప్టెంబరులో అమరావతి మున్సిపాల్టీ ఏర్పాటు చేస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌పైనా గ్రామ సభల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. సెప్టెంబరు 12 నుంచి వారం రోజుల పాటు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా 22 గ్రామాలకు మున్సిపాల్టీని అంగీకరించబోమని గ్రామసభల్లో తీర్మానం చేశారు.రాజధాని ప్రాంతం పల్లే... పట్టణమో అర్థంకానీ పరిస్థితి ఉందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజధానిలోని 29 గ్రామాలను కలిపి ఒక కార్పొరేషన్‌గా మారిస్తే అభ్యంతరం లేదని కానీ రాజధాని ప్రాధాన్యతను తగ్గించేందుకు ఐదు గ్రామలను తాడేపల్లి, మంగళగిరి మున్సిపాల్టీల్లో విలీనం చేయడాన్ని రైతులు తప్పుపడుతున్నారు. వాస్తవంగా తాడేపల్లి, మంగళగిరి మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకుండా ఏదో కారణంతో వాయిదా వేయాలన్న తలంపుతో అధికార పార్టీ నాయకులు కూడా స్టే ఉత్తర్వుల తొలగింపునకు ప్రయత్నమేమీ చేయడంలేదనే విమర్శలు ఉన్నాయి. రాజధాని మార్పును వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఉద్యమం ప్రభావం ఈ రెండు పట్టణాలపై తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఆక్రమణల జోరు.. ఎవరూ పట్టించుకోరు..




శృంగవరపుకోట : మండల కేంద్రం నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలి, విశాఖ అరకు– రోడ్డు, ఎస్.కోట –విజయనగరం మెయిన్ రోడ్డు లలో ఇష్టానుసారంగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ఇక్కడ పెత్తందారులు ఇష్టానుసారం రోడ్లను ఆక్రమించేసి నిర్మాణాలు చేపట్టారు. దుకాణాల నిర్వాహకులు సైతం రోడ్లమీదకు తమ షాపుల ముందు ఉన్న షెడ్లను తెచ్చి వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కాలేజీ గ్రౌండ్‌కు ఆనుకొని రోడ్డు మార్జిన్‌లను షాపుల నిర్వాహకులు ఆక్రమించి ఏర్పాటు చేసిన షాపులు సైతం రోడ్లపైకి నిర్మించడం ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. ఇక్కడే అధికంగా చికెన్, మటన్ దుకాణాలు ఉండడంతో వారికి కోళ్లను సప్లై చేసే వాహనాలు నిత్యం రోడ్లమీద ఆపటం వల్ల రెండో వాహనం పక్కనుండి వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పైగా షాపులు రోడ్లమీదకు ఉండడంతో ద్విచక్ర వాహనాలు సైతం రోడ్లపైనే నిలపాల్సి వస్తుంది. నిత్యం మండల కేంద్రంలో ఈ రద్దీను దాటుకునే ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తిరుగుతున్నా ఆక్రమణలను చూసి చూడటన్లు వ్యవహరిస్తున్నారు. తెల్లవారుజామున పాత బస్టాండ్ వద్ద పరిస్థితి వాహనదారులకు నిత్యం నరకయాతనే. ఇక్కడ రోడ్డుమీద కూరగాయల మార్కెట్ నిర్వహిస్తుండడంతో ఉదయం పూట ఈ రోడ్డుమీద నడవడానికి సైతం ప్రజలు ఇబ్బందులు పడుతుంటారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ పరిసరాల్లోనే ఉన్న ఎల్‌ఐసి కార్యాలయం, ముంతాజ్ హొటల్‌కు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రోడ్లమీద వాహనాలను నిలిపేసి వెళ్లిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యంత బాధ్యత వహించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన పోలీసులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటే ఇక ఎవరిని నిందించాలో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు.చినుకు పడితే మరింత ఇబ్బంది ప్రధాన రహదారిలో చిన్నపాటి వర్షం కురిసినా నీరు రోడ్డుపై నిల్వ ఉండిపోతుంది. ఆర్‌టిసి కాంప్లెక్స్, రైతు బజార్ వద్ద నడిచేందుకు వీలులేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పోలీసులు సైతం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు. అధికారులు వెంటనే స్పందించి రోడ్ల వెంట ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న మాట వాస్తవమే. షాపుల యజమానులు రోడ్ల మార్జినులషెడ్లను నిర్మించటం వల్ల వినియోగదారుడు వాహనాలను రోడ్లపైనే నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల సహాయం తీసుకోవలసి ఉంటుంది. అన్ని శాఖలకు లెటర్లు పెడతాం. సహకరిస్తే పోలీస్ ప్రొడక్షన్ పెట్టి ట్రాఫిక్ సమస్యకు ముగింపు పాడుతాం.

# రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయండి : కలెక్టర్



రాయచోటి : జిల్లాలో జరుగుతున్న రీ సర్వే నందలి ముటేషన్స్, ఖాతా కరెక్షన్స్, ఇకెవైసి, ఫీల్డ్ పిఓఎల్ఆర్ తదితర మాడ్యూల్స్‌ను గడువులోపు వంద శాతం పరిష్కరించాలని కలెక్టర్ గిరీష ఆర్‌డిఒలు, తహశీల్దారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రీ సర్వే, ఫీల్డ్ పిఓఎల్ఆర్, అసైన్మెంట్ ల్యాండ్, శ్మశానవాటికలు, బిఎస్ఎన్ఎల్‌కు స్థల కేటాయింపు, హౌస్ సైట్స్ జారీ, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితా పెండింగ్ క్లైమ్స్ పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ క్లెయిమ్స్ పరిష్కారం తదితర అంశాలలో ఆర్‌డిఒలు, తహశృల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 గ్రామాలలో మ్యుటేషన్స్, ఖాతా కరెక్షన్స్, క్లరికల్, డిజిటల్ సిగేచర్ తదితర నాలుగు రకాల మాడ్యూల్స్ పూర్తి చేశామన్నారు. 34 గ్రామాలలో మ్యుటేషన్స్ పరిష్కారం, 9 గ్రామాలలో మ్యుటేషన్స్, ఖాతా కరక్షన్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంబంధిత ఆర్‌డిఒలు, తహశీల్దార్లు ఒకటి, రెండు మాడ్యూల్స్ మాత్రమే పెండింగ్‌లో ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వచ్చే వారంలోగా తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. 71 శాతం ఇకెవైసి పూర్తి చేశారని వంద శాతం పూర్తి చేసేలా ఆర్డీవోలు తగు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని 465 గ్రామాలలో 81 గ్రామాలలో మాత్రమే ఫీల్డ్ పిఒఎల్ఆర్ ప్రక్రియను ప్రారంభించారని మిగిలిన అన్ని గ్రామాలలో వెంటనే ప్రారంభించాలన్నారు. విఆర్వోలు అందరూ ఫీల్డ్ పిఒఎల్ఆర్‌ను పూర్తిచేసే విధంగా ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి తగు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయా డివిజన్లో ఎంతెంత అసైన్మెంట్ ల్యాండ్ ఉందన్న వివరాలను వెంటనే జిల్లా సచివాలయానికి పంపించాలని రాజంపేట సబ్ కలెక్టర్, రాయచోటి, మదనపల్లి ఆర్డీవోలను ఆదేశించారు. శ్మశాన వాటికలకు స్థల కేటాయింపులో భాగంగా ఆయా డివిజన్ల నుంచి ఇప్పటికే వచ్చిన 150 ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చామన్నారు. ఇంకనూ 54 ప్రతిపాదనలు రావాల్సి ఉందని, వచ్చే శుక్రవారం లోగా ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్మశాన వాటికలకు స్థల కేటాయింపులకు అనుమతులు జారీ చేసిన వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. బిఎస్ఎన్ఎల్‌కు స్థల కేటాయింపును ఈ వారంలో పూర్తి చేయాలన్నారు. హౌస్ సైట్స్ జారీకి సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసి ఇకెవైసి పూర్తి చేయాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితా పెండింగ్ క్లైయిమ్స్ జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ లో పెండింగ్ ఉన్న 13,600 క్లైయిమ్స్‌ను కూడా పరిశీలించి 10 రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని చెప్పారు. ఉద్యోగుల హాజరు నమోదుకు సంబంధించి ప్రభుత్వ ఏపీఎఫ్ఆర్ఎస్–యాప్‌ను అందరూ డౌన్లోడ్ చేసుకొని ఎన్రోల్ అయి ప్రతిరోజు హాజరు వేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# సైకో పోయి.. సైకిల్ రావాలి : టిడిపి

పగిడ్యాల:రాష్ట్రంలో వైసిపి రాక్షస, సైకో పాలన పోయి బాబు రామ రాజ్యం రావాలని టిడిపి నందికొట్కూరు నియోజకవర్గ నాయకులు బండి జయరాజ్, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం టిడిపి నాయకులు లోకానందరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమవేశంలో వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్, ఎరువులు తదితర వాటి ధరలు అధికంగా పెంచి ప్రజలపై, రైతులపై అధిక భారం వేసిందని మండిపడ్డారు. ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన వైసిపికి ఆధికారంలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. పింఛన్ మీదే ఆధారపడి జీవనం గడుపుతున్న వృద్దులకు, వింతతువులకు తీసివేయడం దారుణమన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పింఛన్లు తొలగించకుండా పంపిణీ చేసేవారన్నారు. గత ఎన్నో ఏళ్ల తరబడి మూర్వకొండ, అర్లపాడు ఘాట్ల నుండి కృష్ణానదిపై సింగోటం జాతరకు నందికొట్కూరు, ఆత్మకూర్ నియోజకవర్గ ప్రజలు తరలి వెళ్లేవారని, ప్రస్తుతం బోటు ప్రయాణం నిషేధించడం విచారకమన్నారు. ఎక్కోడో ప్రమాదాలు జరిగాయని, జాతరకు ప్రజలను వెళ్లకుండా బోటు ప్రయాణం నిషేధించడం సరికాదన్నారు. కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా నదిపై బోటు ప్రయాణం నిషేధించడం విడ్డూరంగా ఉందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో సింగోటం జాతరకు వెల్లే ప్రజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పంపేవారని తెలిపారు. బస్సు ప్రయాణం మూడు గంటలు, ఖర్చు దాదాపు రూ.400 అవుతుందని, అదే మూర్వకొండ, అర్లపాడు ఘాట్ల నుంచి నదిపై రూ.100 ఖర్చుతో ప్రజలు వెళ్లేవారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రెండు కార్లకు నీరు ఇచ్చిన ఘనత మాండ్ర శివానందరెడ్డికే దక్కిందన్నారు. ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంభిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి పెద్ద తప్పు చేశామని ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. ఆ తప్పును సరిదిద్దుకుని వచ్చే ఎన్నికలో టిడిపికి ఓట్లు వేసి గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామిరెడ్డి, శివారెడ్డి, నాగేశ్వరరావు, కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.



# జిఒ -1పై సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం సవాల్

న్యూఢిల్లీ : జిఒ –1పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. పార్టీల రోడ్ షోలు, సభలపై ఆంక్షలు విధిస్తూ తెచ్చిన జిఒ నెంబరు 1ని తాత్కాలికంగా నిలిపివేస్తూ ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రహదారులపై బహిరంగ సమావేశాలు నిర్వహించకుండా రాజకీయ పార్టీల గొంతు నొక్కడానికి రాష్ట్రప్రభుత్వం జనవరి 2న జిఒ నెంబరు 1 తీసుకొచ్చిందంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఎన్.అశ్వనీ కుమార్ వాదనలు వినిపిస్తూ.. 'స్వాతంత్ర్యోద్యమ సమయంలో ర్యాలీలు, బహిరంగ సమావేశాలను అడ్డుకునేందుకు బ్రిటిష్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది తప్ప.. ఇలాంటి ఉత్తర్వులివ్వలేదు. పోలీసు చట్టం సెక్షన్ 30, 30(ఎ)ని ఆధారంగా చూపుతూ బహిరంగ సమావేశాలను అడ్డుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. అరుదైన, ప్రత్యేక పరిస్థితుల్లోనే సమావేశాలకు అనుమతి ఇచ్చే అంశాన్ని పోలీసులు పరిశీలించాలని జిఒ నెంబరు 1లో పేర్కొన్నారు. నచ్చినవారికి అనుమతి ఇచ్చి, నచ్చనివారికి నిరాకరించాలనే ఇలాంటి షరతు పెట్టారు.

పోలీసులను సంతృప్తిపరచాలని షరతు పెట్టడం రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను హరించడమే. రహదారులపై నిర్వహించే సమావేశాలు, ఊరేగింపులు, యాత్రల నియంత్రణకే పోలీసు చట్టం సెక్షన్ 30(2) పోలీసులకు అధికారం కల్పిస్తోంది. ఆ సెక్షన్‌ను ఆసరాగా చేసుకుని నిషేధం విధిస్తామంటే కుదరదు. బహిరంగ సమావేశాల నియంత్రణ ముసుగులో ప్రభుత్వం పూర్తి నిషేధం విధిస్తోంది. జీవో అమలును నిలుపు చేస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వండి' అని కోరారు. ప్రభుత్వం తరపున ఎజి శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. పిల్ విచారణార్హతపై అభ్యంతరం ఉందన్నారు. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. పోలీసు చట్టం సెక్షన్ 30కి విరుద్ధంగా జిఒ నెంబరు 1 ఉందని ప్రాథమికంగా అభిప్రాయపడింది. జిఒ నెంబరు 1 అమలును ఈ నెల 23 వరకు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తదుపరి విచారణను ఈనెల 20కి హైకోర్టు వాయిదా వేసింది.

# ఎల్ఆర్ఎస్‌కు మోక్షం

కామారెడ్డి : అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్ల క్రమబద్ధీకరణతో స్థానిక సంస్థలకు ఆదాయం, విక్రయదారులకు ఊరట లభిస్తుందని భావించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మూడేళ్లకు మోక్షం లభించింది. 2020లో దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలనకు ప్రభుత్వం జీవో నెం. 131 విడుదల చేసింది. నిబంధనల మేరకు ఉన్న స్థలాలను రెగ్యు లరైజ్ చేయడానికి అనుమతులు జారీ చేసింది. లే అవుట్ లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం అక్రమ లేఅవుట్‌లు విచ్చలవిడిగా అమ్మకాలు, కొనుగోలు చేయడంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్‌లేని ప్లాట్లకు రిజిస్ట్రేషన్‌లు నిలిపివేసింది. దీంతో ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు చాలా తగ్గిపోయాయి. ఆదాయం కూడా తగ్గడంతో ప్రభుత్వం పునరాలోచించింది. ఆన్‌లైన్‌లో రూ.1000 ఫీజు చెల్లించి లే అవుట్ లేని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు దరఖాస్తు చేసుకుంటే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్లాట్ల క్రయవిక్రయాలు జరుపుకోవచ్చని ఆదేశించింది. దీంతో లే అవుట్‌లేని ప్లాట్ల యజమానులు ఆన్‌లైన్‌లో వెయ్యి రూపాయలు చెల్లించి దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తుల రూపేనా ప్రభుత్వానికి కాస్త ఆదాయం సమకూరింది. కానీ లే అవుట్‌లను పరిశీలించకపోవడంతో ఆయా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు 33 శాతం జరిమానా రూపేనా రావాల్సిన ఆదాయం రాకుండా పోయింది. దీంతో స్థానిక సంస్థలకు ఎల్ఆర్ఎస్‌తో ఆదాయం సమకూరకుండా పోయింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజల ఎదురుచూపులకు చెక్ పడడంతో పాటు స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరనుంది. అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పలు మార్గదర్శకాలను జారీ చేసింది. అనధికార లేఅవుట్లలో రిజిస్టర్‌సెల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసిన ప్లాట్లకు అనుమతి ఇవ్వనున్నారు. కనీసం 10 శాతం ప్లాట్ల రిజిస్టర్ సెల్‌డీడ్ ద్వారా విక్రయించిన అనధికార లే అవుట్‌లకు, సెల్‌డీడ్ లేదా టైటిల్‌డీడ్ తప్పనిసరిగా ఉండాలి. అసైన్ భూముల్లో ప్లాట్లు, లే అవుట్‌లు ఉంటే కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోనున్నారు. నిషేధిత జాబితాలో భూములను ప్లాట్లుగా మార్చితే వాటిని ఎల్ఆర్ఎస్‌కు రిజక్ట్ చేయనున్నారు. భూ గరిష్ట పరిమితి చట్టానికి భిన్నంగా ఉన్నవి, సరిహద్దులు మొదలైన వివాదాలు ఉంటే అనుమతి నిరాకరించనున్నారు. జీవో 111లో నిర్ధేశించిన ప్రాంతాలు చెరువులు, ఎఫ్‌డీఎల్ పరిధిలో ఉన్నవి, నాలాకు రెండు మీ



టర్ల లోపు ఉంటే వాటికి అనుమతి నిరాకరించనున్నారు. అక్రమప్లాట్ల క్రమబద్ధీకరణకు రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. వచ్చిన దరఖాస్తులను మొదట మున్సిపాలిటీ, పంచాయతీల వారిగా వేరు చేస్తారు. తర్వాత గ్రామ సర్వే నెంబర్, కాలనీ, వార్డుల వారీగా విభజిస్తారు. రెండో దశలో అధికారులు క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలిస్తారు. రెవెన్యూ, నీటి పారుదల పంచాయతీరాజ్ శాఖలు, పట్టణ ప్రణాళిక అ?ధికారులు ఈ బృందంలో సభ్యులుగా ఉంటారు. ఎల్ఆర్ఎస్ నిబంధనలకు లోబడి ఉన్న వాటి వివ రాలు మున్సిపల్ కమిషనర్‌కు అందించనున్నారు. అనంతరం వాటిని జిల్లా కలెక్టర్ అనుమతితో ఆమోదిస్తారు. జిల్లాలో 526 గ్రామ పంచా యతీలు, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీల్లో మొత్తం 30 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను పరి శీలించడానికి ఇప్పటికే సర్వే నెంబర్లు, స్థల విస్తీర్ణం ప్రకారం క్లస్టర్‌లుగా విభజించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పట్టణ ప్రణాళికల విభాగాల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తు దారులంతా ఆన్‌లైన్‌లో రూ.1000 చెల్లించారు. దరఖాస్తులు స్వీకరించినా ఎలాంటి మార్గదర్శకాలు లేకపోవడంతో క్రమబద్ధీకరణ అంశం ముందకు సాగలేదు. దీంతో 2020లో రిజిస్ట్రేషన్ తేదీ పెంచుతూ జీవో నెం. 131 మున్సిపల్‌శాఖ విడుదల చేసింది. 2020 ఆగస్టు 26కు ముందే స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని పేర్కొంటూ మార్గదర్శకాలను విడుదల చేసింది. దరఖాస్తుల్లో పేర్కొన్న స్థలాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు పరిశీలించి బఫర్‌జోన్, గ్రీన్‌జోన్, కమర్షియల్ జోన్‌లలో లేదని నిర్ధారించుకోవాలని సూచించింది. అనంతరం స్థలం విలువు ఆధారంగా ఫెనాల్టీని వసూలు చేయాలని నిర్ధేశించింది.

# త్వరలో జియో ఎయిర్ ఫైబర్ సేవలు..

రిలయన్స్ జియో త్వరలో కొత్త సర్వీస్‌ను యూజర్లకు అందుబాటులోకి తీసుకురానుంది. సరికొత్త వైఫై సర్వీస్‌లను జియో ఎయిర్‌ఫైబర్ పేరుతో జియో తీసుకు వస్తున్నది.కొద్ది నెలల్లోనే రిలయన్స్ జియో ఈ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటు లోకి తీసుకు రానున్నట్లు ఆర్ఐఎల్ ప్రెసిడెంట్ కిరణ్ థామస్ తెలిపారు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న వైఫై సేవలు కేబుల్ ద్వారా అందిస్తున్నారు. రిలయన్స్ జియో సేవలు పొందేందుకు వైర్‌తో పాటు మోడెమ్‌ను ఉ పయోగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం జి యో గిగా ఫైబర్ ఇదే తరహాలో పని చేస్తోంది. జియో ఎయిర్ ఫైబర్‌కు కేబుల్ వేయాల్సిన అవసరంలేదు. ఇది ఒక సింగిల్ డివైజ్. దగ్గరలోని జియో టవర్ నుంచి వీటికి సిగ్నల్స్ అందుతాయి. దీని ద్వారా సాధారణ బ్రాడ్‌బ్రాండ్ తరహాలోనే స్పీడ్ ఇంటర్‌నెట్ సేవలను యూజర్లు పొందవచ్చని కంపెనీ తెలిపింది. వెయ్యి చదరపు అడుగుల దూరం వరకు యూజర్లు వైఫై సేవలు పొందవచ్చు. ఈ డివైజ్‌ను ఇళ్లలో, ఆఫీసుల్లో ఎక్కడైనా వినియోగించు కోవచ్చు. జియో ఎయిర్ ఫైబర్ యూప్ సాయంతో యూజర్లు నియంత్రించ వచ్చు. యాప్ ద్వారా కొన్ని వెబ్‌సై ట్‌లను కూడా యూజర్లు బ్లాక్ చేసు కోవచ్చు. సాధారణ రైటర్ ఏర్పాటుకు అవసరమైనట్లుగానే ఎయిర్ ఫైబర్ ఇన్‌స్టాలేసన్ కోసం సాంకేతిక నిపుణుల అవసరం ఉండదు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఇది పని చేస్తుందని రిలయన్స్ జియో తెలిపింది. జియో ఎయిర్ ఫైబర్‌లో క్రికెట్ మ్యాచ్‌ల మల్టి వీడియో స్ట్రీమ్స్‌ను పొందవవచ్చు. ఒకే సారి పలు కెమెరా కోణాల్లో అల్ట్రా హై డెఫినేషన్‌తో చూడొచ్చని జియో తెలిపింది.రిలయన్స్ జియో సినిమా త్వరలో యూజర్ల కు సబ్‌స్క్రిప్షన్



ప్లాన్స్ అందించనుంది. వీటి ద్వారా రుసుము వసూలు చేయానున్నట్లు తెలిపింది. ప్రస్తుత ఐపీఎల్ క్రికెట్‌ను ప్రసారాలను మాత్రం ఉచితంగా అందిస్తామని తెలిపింది. ఐపీఎల్ ప్రసారాలను ఉచితంగా ఇవ్వడంతో విపరీతంగా ఆదరణ పొందుతున్నది. రికార్డ్ స్థాయిలో వీక్షకులు రిలయన్స్ సినిమాలో ఐపీఎల్ మ్యాచ్‌లను చూస్తున్నారు. జియో సినిమా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నుంచి కొత్త సినిమాలు, వెబ్ సీరిస్‌లు, మ్యూజిక్ వీడియోలతో యూజర్లకు అందుబాటులోకి తీసుకు వస్తున్నది. జియో సినిమా ఓటీటీల మాదిరిగానే నెల, మూడు, ఆరు నెలలు, సంవత్సర చందాలతో రానుందని తెలుస్తుంది. ఐపీఎల్‌ను మాత్రం ఉచితంగానే వీక్షించే వీలు కల్పించనున్నట్లు తెలిపింది. జియో సినిమా నుంచి మూడు ప్లాన్లు ఉంటాయని ప్రచారం జరుగుతున్నది.

# గ్లోబల్ పరిస్థితులు బాగోలేవన్న ఆర్థిక శాఖ...

ఈ ఆర్థిక సంవత్సరం అప్రమత్తంగా ఉండాల్సిందేనని ఆర్థిక శాఖ హెచ్చరించింది. నెలవారి సమీక్షలో భాగంగా మంగళవారం నాడు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ అభిప్రాయపం వ్యక్తం చేసింది.దేశంలో వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుందని అంచనా వేశారని, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని, ఆర్థిక మాంద్యం భయాలు ఉ న్నాయని ఈ పరిస్థితుల మూలంగా మన దేశం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపింది. ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి విషయంలో సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, భౌగోళిక పరిస్థితులు ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల్లో ఎలర్ట్ గా ఉండాలని తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) మన ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 6.5 శాతం వరకు ఉంటుందని అంచనా వేసినట్లు పేర్కొంది. ప్రధానంగా ఎలినినో పరిస్థితుల మూలంగా వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని, దీని వల్ల కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఉత్పత్తి తగ్గిపోతుంది, ధరలు పెరగడంతో పాటు భౌగోళిక, రాజకీయ పరిణామాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్థిరత వంటి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆర్థిక సమీక్ష పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందన్నారు. కరోనా నుంచి కోలుకోవడం, భౌగోళిక రాజకీయ ప్రతికూల అంశాలు, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థల మందగమనం వంటి సవాళ్లు ఎదురైన్పటికీ మన దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉందని సమీక్ష పేర్కొంది. ప్రపంచంలో ప్రధాన ఆర్థిక వ్యవస్థలు బలహీనంగా ఉన్నప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 7 శాతంగా ఉండటం మన బలాన్ని సూచిస్తుందని పేర్కొంది. సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గాఉండటంతో కరెంట్ అకౌంట్ లోటు తగ్గడం, ద్రవ్యోల్బణ ఒత్తిడి క్రమంగా తగ్గిపోతున్నదని పేర్కొంది.



ద్రవ్యోల్బణ నియంత్రణ కోసం వడ్డీ రేట్లు పెంచినప్పటికీ మన బ్యాంకింగ్ వ్యవస్థ బలంగా ఉందని తెలపింది. ఆర్థిక రంగంలో ఆర్బీఐ పర్యవేక్షణలో బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపింది. బ్యాంక్‌ల ఆస్తుల పరిమాణంతో సంబంధం లేకుండా ఆర్థిక స్థిరత్వంపై ద్వై వార్షిక అంచనాలతో పటిష్టంగా ఉందని పేర్కొంది. స్థూల ఒత్తిడి పరీక్షలు కూడా వ్యక్తిగత బ్యాంక్‌ల్లో ఎప్పటికప్పుడు నిర్వహిస్తారు. హెూల్ట్ టూ మెచ్యూరిటీ సెక్యూరిటీలలో పెట్టుబడి 23 శాతం డిపాజిట్లకు పరిమితం చేశారు. ఇది ప్రతికూల మార్కెట్ పరిణామాల నుంచి ఆస్తి విలువను సమర్ధవంతంగా నిరోధించడాన్ని ప్రతిబింబిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు 63 శాతం వరకు నిర్ణయిత కాలపరిమితితోఉన్నందున వీటిని వేగంగా ఉపసంహరించుకోవడం కుదరదు. ఇలాంటి చర్యల మూలంగా అమెరికా, ఐరోపా బ్యాంక్‌ల మాదిరిగా సంక్షోభంలో పడే అవకాశం లేదని ఆర్థిక సమీక్ష స్పష్టం చేసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో వడ్డీరేట్లు పెంచడంతో అక్కడ అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌వీబీ), ఐరోపాలో క్రెడిట్ సూజ్ బ్యాంక్‌లు పతనం అయ్యాయి.

# అక్రమ నిర్మాణాలతో హైటెన్షన్

ఖమ్మం,: భవన నిర్మాణానికి అన్ని అనుమతులు తీసుకున్నా.. ప్లానింగ్ నుంచి మొదలు అన్ని నిబంధనలు పాటించినా నిర్మాణ సమయంలో స్వల్ప తేడా వచ్చిందంటే చాలు.. కార్పొరేషన్ అధికారులు ఆ నిర్మా ణాన్ని అన ఆథరైజ్డ్ కనస్ట్రక్షన (యూ ఏసీ)గా నమోదు చేసుకుంటారు. ఇంటి నెంబరు కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో ఏటా చెల్లించే ఇంటిపన్నుకు అదనం గా రూ. 2వేల వరకు వసూలు చేస్తున్నారు. అది కావాలని చేసింది కాదని, నిర్మాణ సమయంలో స్వల్ప తేడా వచ్చిందని చెప్పినా పట్టించుకోరు. తాము విధించిన సొమ్ము చెల్లించా ల్సిందేనని నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. సామాన్యుల విషయంలో ఎంతో నిక్కచ్చిగా వ్యవహరించే అధికారులు.. కొందరి విషయంలో మాత్రం తమ నిబంధనలను పక్కన పెట్టేస్తారు. కాసులకు కక్కుర్తి పడి.. అసలు ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా అక్రమ నిర్మాణాలు చేసిన వారికి వత్తాసు పలుకుతుంటారు. అందుకు నగరంలో పలు చోట్ల హైటెన్షన్ విద్యుత లైన్ల కింద జరిగిన.. జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలే నిద ర్శనం. సాధారణంగా ఎవరైనా ఇంటి నిర్మాణానికి అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే.. ఆ ప్రాంతంలో విద్యుత లైన నుంచి అన్ని అంశా లను పరిశీలించే అధికారులు పెద్దపెద్ద విద్యుత లైన్లు ఉన్న ప్రాంతాల్లోనూ నిర్మాణాలకు అనుమతులిస్తున్నారు. అలాంటి లైన్ల కింద చేపట్టిన నిర్మాణాలతో ఏదైనా ప్రమాదం జరిగి.. ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే పరిస్థితేంటన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేవలం ప్రమాదం జరిగినప్పుడే స్పందిస్తున్న అధికారులు.. ప్రక్షాళన చర్యల విషయంలో పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పల్లె ప్రాంతాలు, పట్టణ, నగర ప్రాంతాల్లో 11కేవీ, 33 కేవీ లాంటి విద్యుత లైన్ల కారణంగా ఏటా పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడటంతోపాటు, మూగజీవాల ప్రాణాలు కూడా గాల్లో కలుస్తుండగా.. పలు సంఘటనల్లో ఆస్తి నష్టాలు జరుగు తున్నాయి. అలాంటిది ఇక 132, 220, 400కేవీ లాంటి హై టెన్షన లైన్లు తాకితే, దాని వల్ల ఏదైనా ప్రమాదం తలెత్తితే జరిగే నష్టాన్ని ఊహకే అందని పరిస్థితులు ఉంటాయి. అయితే కొన్నేళ్లుగా ఇలాంటి నష్టం జరగకపోయినా.. ఇటీవల ఖమ్మం ప్రశాంతినగర్‌లో జరిగిన సంఘటనను పరిశీలిస్తే అధికారులు చేసే తప్పిదాలు ఎంతటి నష్టాన్ని చేకూరుస్తాయో అర్థమవుతోంది. 1975నుంచి దశలవారీగా ఖమ్మానికి ఉన్న విద్యుత అవసరాల మేరకు కొత్తగూడెం, బూడిదంపాడు, పెద్ద గోపతి, ఆరెంపుల, కూసుమంచి లాంటి ప్రాంతాలకు ఖమ్మం నగరానికి కలుపుతూ 30కిలోమీటర్ల మేర 132కేవీ విద్యుత హైటెన్షన లైన్లను ఏర్పాటు చేశారు. కాగా ఆయా హైటెన్షన లైన్లకు సంబంధించి ట్రాన్స కో నిబంధనల ప్రకారం నిర్మాణాలు, రహదారులు చేపట్టకూడదు. కానీ ప్రస్తుతం ఖమ్మం నగరంలో సుమారు 10వేలకు పైగానే సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు ఆయా లైన్ల కిందనే చేశారు. ఎలాంటి నిబంధనలు



పాటించకుండానే కొందరు అక్రమార్కులు భారీ భవంతులు నిర్మించినా అధికారులు పట్టించుకోకపోవడం లేదన్న ఆరోపణలున్నాయి. ఆ ప్రాంతాల్లో అసలు అనుమతులే ఉండవంటే.. కొందరు ఏకంగా పెంట్ హౌజ్‌లు వేసేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వెనుక కార్పొరేషన్ అధికారుల ప్రమేయం ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. అక్రమంగా నిర్మాణాలు చేపడితే వాటిని అడ్డుకుని కూలగొట్టే అధికారం కార్పొరేషన్ అధికారులకు ఉంది. ముందుగానే అక్రమ నిర్మాణాలు, అవకతవకలను పరిశీలించేందుకు కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆర్‌అండ్‌బీ, నీటిపారుదల శాఖ, మునిసిపల్ కమిషనర్‌తో ఓ కమిటీ కూడా ఉ ంది. అయితే కొందరు కిందిస్థాయి అధికారులు కార్యాలయాల నుంచి బయటకు కదలకపోవడం, తమ కింద ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకుని వారితోనే పనులన్నీ మమ అనిపించడం లాంటి కార్యక్రమా లతో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోందన్న వాదన వినిపిస్తోంది. అంతేకాదు ఆయా హై టెన్షన విద్యుత లైన్ల కింద చేసిన నిర్మాణాలకు అధికారులు ఇళ్ల నెంబర్లు కూడా కేటాయించడం గమనార్హం. దాని వెనుక పెద్ద ఎత్తున నగదు చేతులు మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే పలు ప్రాంతాల్లో చేపట్టే ఇళ్ల నిర్మాణాలకు కార్పొరేటర్లు అండదండలు పుష్కలంగా ఉ ంటున్నాయన్న వాదనా ఉంది. అలా ఖమ్మం నగరంలోని కైకొండాయి గూడెం, జయనగర్ కాలనీ, అమరావతి నగర్, ఖానాపురం హవేలీ ప్రాంతాల్లో హైటెన్షన్ లైన్ల కింద బోలెడన్నీ ఇళ్లు అక్రమంగా నిర్మాణాలు చేసినట్టు తెలుస్తోంది. ఇటీవల ప్రశాంతినగర్ ఘటన తర్వాత అధికారుల తీరుపై ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లు నిర్మాణం పూర్తయి గృహప్రవేశం జరిగే వరకు ఆ ఇంటి గురించి ఎందుకు పట్టించుకోలేదన్న వాదన వినిపిస్తోంది. అంతేకాదు ఆయా లైన్ల కింద ఇంటి నిర్మాణాలు చేసిన వారు దొడ్డిదారిన ఇంటి నెంబరు పొందగా.. వాటికి విద్యుత శాఖ అధికారులు మీటర్లు ఎలా ఇచ్చారన్నది ప్రశ్నార్థకం. నగరంలో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసి ఇలాంటి నిర్మాణాల నిగ్గు తేల్చాలని, భవిష్యతలో విద్యుత ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సూడాన్ నుండి పౌరుల తరలింపులో

# చైనా నావికా బలగాలు


బీజింగ్ : సైనిక ఘర్షణలతో సతమతమవుతున్న సూడాన్ నుండి చైనీయులను తరలించేందుకు నావికా బలగాలను మోహరించినట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఇప్పటికే పలు దేశాలు రోడ్డు, వైమానిక, సముద్ర మార్గాల ద్వారా తమ పౌరులను, ఎంబసీ సిబ్బందిని తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఆర్మీ, పేరా మిలటరీ బలగాల మధ్య ఘర్షణల కారణంగా ఇప్పటికే వందలాదిమంది చనిపోయారు. ఆహారం,నీరు, మందులు, ఇంధనం వంటి వాటికి తీవ్ర కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంగళవారం నుండి 72గంటల పాటు కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో ఇటీవల కాలంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. సూడాన్‌లో భద్రతా పరిస్థితులు మరింత క్షీణిస్తున్నాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తన్ కెఫెరు తెలిపారు. సూడాన్‌లో చైనీయుల కాపాడేందుకు గానూ బుధవారం నావికా దళాలను మోహరించామని చెప్పారు. మొదటి దశలో భాగంగా ఇప్పటివరకు1500మందిని చైనా తెలిపింది. అయితే తాజాగా ప్రజలను తరలించేందుకు ఎన్ని నౌకలను మోహరించిందీ వివరాలు వెల్లడించలేదు. సూడాన్ వాణిజ్య భాగస్వామిగా గతేడాది మధ్య నాటికి



130కి పైగా కంపెనీలు సూడాన్‌లో పెట్టుబడులు పెట్టాయని చైనా తెలిపింది. ఏప్రిల్ 25-27 తేదీల మధ్య 800మంది చైనీయులను తరలించనున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు.

# మేడ్చల్ బల్దియాకు ఆర్థిక గ్రహణం

మేడ్చల్ : మేడ్చల్ బల్దియా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. ఆదాయం సమకూర్చుకునే విషయంలో మల్లగుల్లాలు పడుతోంది. మున్సిపాలిటీకి రాబడి తక్కువ, వ్యయాలు ఎక్కువైతున్నాయి. మున్సిపల్‌కు రాజకీయ గ్రహణంతో పాటు ఆర్థిక గ్రహణం పట్టుకుంది. మున్సిపాలిటీకి ఏటా పన్నుల రూపేనా రూ.11కోట్ల ఆదాయం సమకూరుతుంది. వీటిలో రూ.7కోట్ల వరకు సిబ్బంది జీతాలకే సరిపోతోంది. ఇక మిగిలిన రెండు మూడు శాతం నిధులు సాధారణ పనులు, విద్యుత్ పరికరాలు, బ్లీచింగ్, పారిశుధ్య సామగ్రి తదితర వాటికి వినియోగిస్తారు. కాగా ఈ ఏడాది మున్సిపాలిటీ పన్నుల వసూల్లో వెనుకంజలో ఉన్నట్లు తెలుస్తోంది. వంద శాతం పన్నులు వసూలు కష్టతరంగా మారింది. కమిషనర్, సిబ్బంది ఉ దయం సాయంత్రం ఇంటింటికీ తిరిగి తమవంతు శాయశక్తులా ప్రయత్నిస్తున్నా ఇప్పటి వరకు 71శాతం పన్నులే వసూలు చేశారు. ప్రధానంగా ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన షఫీ ఉల్లాను కొన్ని కారణాల వల్ల ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది. ఆయన స్థానంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా గుండ్లపోచంపల్లి కమిషనర్ రాములును నియమించా రు. కమిషనర్ బదిలీ నాటికి పన్ను వసూళ్లు 42శాతం ఉండగా, ప్రస్తుత కమిషనర్ 62శాతానికి తీసుకొచ్చారు. గతేడాది 93శాతం వసూలు చేసిన మున్సిపాలిటీ ఇప్పుడు 71శాతంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయంలో అత్యధిక శాతం సిబ్బంది వేతనాలకే




సరిపోతుండటంతో నిధుల లేమతో ఇక్కడ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్న మేడ్చల్ మున్సిపాలిటీకి తక్కువ ఆదాయంతో ఇబ్బందుల తప్పడం లేదు. అభివృద్ధి పనులకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూపాయి అయినా ఖర్చు పెట్టలేని దయనీయస్థితి నెలకొంది. ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మున్సిపాలిటీకి కేటాయించే ప్రత్యేక నిధులపై ఆధారపడి ఇక్కడ అభివృద్ధి పనులు చేసుకోవాలే తప్పా.. సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసుకోలేని పరిస్థితికి మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి దిగజారింది. ఈసారి పన్నుల వసూలు విషయంలో మున్సిపల్ సిబ్బందికి స్థానిక కౌన్సిలర్ల నుంచి అంతగా సహకారం లభించక పోవటం గమనార్హం.

# ఉక్రెయిన్‌కి నాటో సైనిక సహాయం...!

కీవ్ : రష్యాతో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో నాటో దేశాలు, ఉక్రెయిన్‌కు 98శాతానికి పైగా యుద్ధ వాహనాలను అందచేశాయని నాటో చీఫ్ గురువారం తెలిపారు. 1550కి పైగా సాయుధ వాహనా లతో పాటూ 230 ట్యాంకులు, ఇతర సామాగ్రిని అందచేసినట్లు నాటో సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోలెన్‌బర్గ్ తెలిపారు. సభ్య దేశాలు కూడా అపారమైన మొత్తంలో మందుగుండును పంపినట్లు చెప్పారు. 9కి పైగా బ్రిగేడ్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కొత్త బ్రిగేడ్లలో 30వేల మందికి పైగా సైనికులు వున్నారని అంచనా.

వీటినుంటితో ఉక్రెయిన్ బలమైన స్థితిలో వుందని, రష్యా అక్రమిత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగల పరిస్థితిలో వుందని స్టోలెన్‌బర్గ్ బ్రస్సెల్స్‌లో విలేకర్లకుచెప్పారు. ఉక్రెయిన్ మిలటరీని మరింత బలోపే తం చేసేందుకు31నాటో దేశాలు కట్టుబడి వున్నాయనిస్టోలెన్‌బర్గ్ తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సుదీర్ఘమైన ఫోన్ సంభాషణ జరిపినట్లుఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన నేపథ్యంలో నాటో చీఫ్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. కాగా, జెలెన్‌స్కీ, జిన్‌పింగ్ ఫోన్ చర్చలకు రష్యా పెద్దగా స్పందించలేదు.కాగా,ఈ పరిణామం ఉక్రెయిన్‌లో పో



రునుఆపేందుకు ఉపకరిస్తుందా అని ప్రశ్నించగా,ఘర్షణలను అంతమొ ందించడానికి, రష్యా నిర్దేశించిన అన్ని లక్ష్యాలను సాధించేందు కు దారితీసే ఏపరిణామాన్నైనా తాము స్వాగతించడానికి సిద్ధంగా వున్నామ ని క్రెమ్లిన్‌ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. చైనా, ఉక్రెయిన్ నేతలు ద్వైపాక్షిక, వాణిజ్య చర్చలు జరిపారనిపెస్కోవ్ తెలిపారు.

# పేరు ఘనం.. వసతి శూన్యం

## సమస్యల్లో ఇంటర్ మూల్యాంకన శిబిరం




కరీంనగర్: ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నాయి. ఫిబ్రవరిలో ప్రయోగ పరీక్షలు. మార్చిలో వార్షిక పరీక్షలు. ఆ నెలాఖరులో మూల్యాంకనం. ఇది అధికారులకు సమస్యగా మారింది. కారణం కావాల్సిన భవనం లేకపోవడం. రాష్ట్రంలో రెండో మూల్యాంకన కేంద్రం కరీంనగర్. అత్యధిక సబ్జెక్టులు ఇక్కడే దిద్దుతారు. ఆ మేరకు వస తులు లేవిక్కడ. మూడు చోట్ల మూల్యాంకనం చేస్తారు. ఇంటర్ బోర్డు అధిక వ్యయం చేయాల్సిన దుస్థితి. వాస్తవానికి ఉన్నతాధికారులు స్పందించి చొరవ తీసుకుంటే భవన నిర్మాణం జరిగే అవకాశముంది. అంతకుముందు ప్రస్తుతం వినియోగిస్తున్న కార్యాలయం ఇంటర్ బోర్డు పేరిట మోటేషన్ కావాల్సి ఉంది. ఇందుకు లేఖలు ఒక శాఖ నుంచి మరొక శాఖకు తిరుగుతూనే ఉన్నాయి. స్టేప్‌కార్ కార్యాలయాన్ని ఇంటర్ విద్యకు కేటా యించారు. అయితే ఆ స్థలం, భవనం టీసీఐఐసీ (పరిశ్రమల శాఖ) ఆధీనంలో ఉంది. 2017 నుంచి అక్కడ డీవీఈవో కార్యాలయం కొనసాగుతోంది. ఇందుకు ఇంటర్ బోర్డు ఆస్తి పన్ను చెల్లించాలి. నగర పాలక సంస్థ నుంచి కార్యాలయానికి చెల్లించాలని నోటీసులు అందాయి. ఆ మొత్తం ఇంటర్ బోర్డు కమిషనర్ మంజూరు చేయాల్సి ఉంది. వినియోగిస్తున్న భవనం ఇంటర్ బోర్డు పేరిట మోటేషన్ చేస్తే సంబంధిత నిధులు లభిస్తాయని బోర్డు స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని డీఐఈవో కార్యాలయం నగర పాలక సంస్థ కమిషనర్‌కు లేఖ రాసింది. ఆ తర్వాత 2020 నుంచి మోటేషన్ కోసం కలెక్టర్‌కు లేఖలు రాశారు. 2022లో టీసీఐసీసీ జోనల్ మేనేజర్‌కు కలెక్టర్ నుంచి సిఫారసు వెళ్లింది. ఇదే విషయాన్ని జిల్లా అధికారులు పరిశ్రమల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నేటికి సమస్య పరిష్కారం కాలేదు. పరిశ్రమల శాఖ మోటేషన్‌కు అనుమతిస్తే భవనం ఇంటర్ బోర్డు ఆధీనంలోకి వస్తుంది. అప్పుడు కావాల్సిన నిధుల మంజూరు చేయడంలో నగర పాలక సంస్థకు బకాయిపడ్డ రూ.5 లక్షలు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. మూల్యాంక శిబిరానికి అనువుగా ఇక్కడ భవన నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. ఇందుకు ఇంటర్ బోర్డు కూడా సానుకూలంగా ఉంది. జిల్లా కలెక్టర్‌తోపాటు పరిశ్రమల శాఖ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రధానాచార్యులు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు. పాత జిల్లా కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుంది. రాష్ట్రంలో వరంగల్ మొదటి స్థానంలో ఉండగా, కరీంనగర్ శిబిరం రెండో స్థానం ఉంది. ఇక్కడే 5 లక్షలకు పైగా సమాధాన పత్రాల మూల్యాంకనం చేస్తారు. అన్ని సబ్జెక్టులు కలుపుకొని సుమారు 2 వేల మంది అధ్యాపకులు పలు విడతల్లో 30 రోజులపాటు శ్రమిస్తారు. ప్రభుత్వ కళాశాలల్లో సరిపడా వసతులు లేవు. వాస్తవానికి ఒకే చోట శిబిరం ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ మూడు ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో ఇంటర్ విద్యా కార్యాలయం. దాని పక్కనే ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాల. కార్యాలయంలో కొన్ని సబ్జెక్టుల అధ్యాపకులు పేపర్లు దిద్దేవారు. అక్కడే స్ట్రాంగ్ రూంతోపాటు పర్యవేక్షణ జరిగేది. ఆర్ట్స్ కళాశాలలో 30 గదుల్లో గరిష్ఠ అంశాల మూల్యాంకనం కొనసాగేది. ఏటా మూడు విడతల్లో ఆయా సబ్జెక్టుల సమాధాన పత్రాలను అధ్యాపకులు దిద్దేవారు. అయితే ఇప్పుడవి లేకపోవడం సమస్యగా మారింది. స్మార్ట్‌సిటీలో భాగం గా ఆర్ట్స్ కళాశాలను కూల్చివేశారు. ఇప్పుడక్కడ పార్కు నిర్మిస్తున్నారు. అప్పటి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆర్ట్స్ కళాశాలకు ఇంటర్ విద్యా కార్యాలయం (ఆర్ఐవో) కేటాయించారు.

# ఆక్రమణల్లో నడక దారులు-జనం ఇబ్బందులు



మిర్యాలగూడ,:ఉపాధి, తదితర అవసరాల కోసం పట్టణాలకు వలస వచ్చే వారి సంఖ్య పెరిగి పోతోంది. వలస వచ్చే వారు పొట్టకూటి కోసమని పట్టణాల్లో తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో నడకదారులు, రహదారులే వారి అవసరాలకు వేదికలుగా మారుతున్నాయి. ఫలితంగా పట్టణాల్లో రహదారుల వెంట నడిచేందుకు సరిపడా నడకదారులు లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన పదేళ్లుగా గ్రామాలను వదిలి వలస వెళుతున్న వారితో పట్టణాల్లో జనసాంద్రత పెరుగుతోంది. ఉపాధి, పిల్లల చదువులు, గ్రామాల్లో పంటల పెట్టుబడి వ్యయం పెరిగి లాభాలు తగ్గిపోవటంతో ప్రైవేటుగా పనిచేసేందుకు పట్టణాలకు వలసలు పెరిగిపోతున్నాయి. ఇక్కడ అద్దె ఇళ్లలో నివాసం ఉండటంతో పాటు, నిరుపేద కుటుంబాల వారు ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకుని సైతం జీవనం సాగిస్తున్నారు. పట్టణాల్లో చిరువ్యాపారులు, తోపుడుబండ్ల వారు ఉదయం, సాయంత్రం వ్యాపారాలు చేసుకునే వారు, సీజనల్ వ్యాపారులు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. పట్టణాల్లో అడ్డాలు తమవే అంటూ బల్లాలు, ఇతర సామగ్రి ఏర్పాటు చేసుకుని యథేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 2009లో రూపొందించిన 'వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణ చట్టం'తో వీధి వ్యాపారులను పురపాలికల్లో గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు సైతం అందించారు. ఈ వ్యాపారులు ఎక్కడ వ్యాపారాలు చేసుకోవాలనే విషయమై 'విక్రయ జోన్'లను ఏర్పాటు చేశారు. గ్రీన్ జోన్, ఎల్లో జోన్, రెడ్‌జోన్‌ల పేరుతో వీధి వ్యాపారులు నిర్దుష్ట ప్రాంతాల్లోనే వ్యాపారాలు చేసుకునేలా నిబంధనలు విధించారు. కానీ ఈ నిబంధనలు ఆచరణలో ఏ మాత్రం అమలు కాకపోవటంతో రెడ్‌జోన్, ఎల్లో జోన్‌లలో సైతం రహదారుల వెంట నడకదారులపై నిత్యం వ్యాపారాలు సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పాత పురపాలికల్లో జనాభా 50 వేల నుంచి లక్షకు పైగా చేరుకోగా వ్యాపార వాణిజ్య పరంగా అభివృద్ధి చెందాయి. ఈ పురపాలికలకు నిత్యం డివిజన్‌లోని ఆయా ప్రాంతాల నుంచి వ్యాపార, వాణిజ్య, కుటుంబ అవసరాలకు వేలాది మంది వచ్చి వెళుతున్నారు. దీంతో ఇక్కడ సాధారణ వ్యాపారులకు దీటుగా వీధి వ్యాపారుల విక్రయాలు నిత్యం సాగుతుంటాయి. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు చోటా మోటా నాయకులు ప్రధాన రహదారుల వెంట అడ్డాలను ఆక్రమించి నెలవారీగా చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తున్నారు. ప్రతినెలా రూ.5 వేల నుంచి రూ.10వేల వరకు విస్తీర్ణాన్ని బట్టి అద్దె దండుకుని దందా సాగిస్తున్నారు. నడకదారుల ఆక్రమణలు తొలగించేందుకు పోలీసులు, పురపాలిక అధికారులు ప్రయత్నించినా రాజకీయ నాయకుల అడ్డంకులతో ఏళ్ల తరబడి దందా సాగుతోంది. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో కూడా కనీసం రహదారులపై ఆక్రమణలు తొలగించలేని పరిస్థితి నెలకొన్న తీరుతో నిత్యం వేలాది మంది సాధారణ పౌరులు పట్టణాల్లోని వీధుల్లో నడిచి వెళ్లేందుకు సైతం ఇబ్బందుల పాలవుతున్నారు.

# మొక్కుబడిగా స్థాయీ సంఘాల సమావేశాలు

కరీంనగర్ :జిల్లాలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించి అవసరమైన సూచనలు, తీర్మానాలు చేసి జిల్లా పరిషత్‌కు పంపించేందుకు నిర్వహించే స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. సభ్యుల గైర్హాజరుతో వాయిదా పడుతున్నాయి. మూడు నెలలకొకసారి జరిగేవి కూడా వాయిదా పడడం, పూర్తి స్థాయిలో జరగకపోవడం విమర్శలకు దారితీస్తోంది. గత సమావేశంలో ఏడింటిలో ఐదు మాత్రమే మొక్కుబడిగా నిర్వహించారు. వ్యవసాయం, సంక్షేమ విభాగాలవి వాయిదా పడ్డాయి. నేడు (సోమవారం) జరిగే సమావేశాలు పూర్తి స్థాయిలో జరుగుతాయా? లేదా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకటో స్థాయీ సంఘం పరిధిలో ఆర్థిక ప్రణాళిక విభాగాలుంటాయి. జిల్లా పరిషత్ నిధులు చేపట్టి పనుల ప్రణాళికపై చర్చిస్తారు. రెండో దాంట్లో గ్రామీణాభివృద్ధి, అనుబంధ విభాగాలపై సమీక్షిస్తారు. మూడో దాంట్లో వ్యవసాయం, అనుబంధ విభాగాలపై చర్చిస్తారు. నాలుగులో విద్య, వైద్యం ఉంటాయి. ఐదులో స్త్రీ, శిశు సంక్షేమ విభాగాల శాఖలు, ఆరు, ఏడులో చేపట్టిన పనులను వివరిస్తారు. ఈ సమావేశాలలో ఆయా శాఖలపై చర్చించి సూచనలు అవసరమైన తీర్మానాలు చేశారు. ఈ సమావేశాలు అన్నింటికి ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరవుతారు. వ్యవసాయ స్థాయీ సంఘానికి వైస్ ఛైర్మన్ అధ్యక్షులుగా వ్యవహరించడం ఆనవాయితీ. సంక్షేమ విభాగాల కమిటీకి షెడ్యూల్ కులాల జడ్పీ సభ్యురాలిని ఎన్నుకుంటారు. మహిళా



సంక్షేమానికి మగువలు అధ్యక్షులుగా ఉంటారు. మిగిలిన నాలుగు కమిటీలకు జడ్పీ ఛైర్‌పర్సన్ అధ్యక్షత వహిస్తారు. కమిటీల్లో జడ్పీటీసీ సభ్యులు కో-ఆప్షన్ సభ్యులు శాసన సభ్యులుగా ఉంటారు. జిల్లా పరిషత్‌ల విభజన తర్వాత జిల్లాలు చిన్నవి కావడంతో ప్రతి కమిటీకి ఇద్దరు జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ మొత్తం మీద ముగ్గురు నుంచి నలుగురు సభ్యులుగా ఉంటారు. వీరి సమక్షంలో సమావేశాలు జరుగుతాయి. సభ్యులు, అధ్యక్షత వహించాల్సిన ఛైర్మన్లు గైర్హాజరు కావడంతో చాలా సమావేశాలకు వాయిదా పడుతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా హాజరు కావడంలేదు. కమలాకర్, జీవన్‌రెడ్డి, రసమయి బాలకిషన్, రవిశంకర్ ఒకసారి హాజరయ్యారు. కొందరు జిల్లా స్థాయి అధికారులు హాజరుకాక కింది స్థాయి వారిని పంపడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారికి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తున్నారు.

# ఆన్‌లైన్లో జనన.. మరణాలు

నాంపల్లి,:గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి వివరాలను అంగన్‌వాడీ టీచర్ రికార్డులలో నమోదు చేసేవారు. కుటుంబీకులు పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వక లేఖ అందించి జనన, మరణ ధ్రువీకరణ పత్రం పొందేవారు. తాజాగా మారిన విధానం ప్రకారం సదరు అర్జీని మీ-సేవ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఆ వివరాలు నిర్ధారించిన తర్వాత పంచాయతీ కార్యదర్శి రికార్డుల్లో నమోదు చేసి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. దీనిని మీ-సేవ కేంద్రం నుంచి పొందాలి. గతంలో పురపాలికల్లో అమలు చేసిన ఈ పద్ధతిని ప్రస్తుతం గ్రామాలకు విస్తరించారు. జనన, మరణ వివరాలను కార్యదర్శి రికార్డుల్లో నమోదు చేసి ఏడాది పాటు పంచాయతీలోనే ఉంచుతారు. తర్వాత వాటిని తహసీల్దార్‌కు శాశ్వత ప్రాతిపదికన అప్పగిస్తారు. అనంతరం దస్త్రాల్లో ఉన్న వారి వివరాలతో ధ్రువపత్రాలు జారీ చేస్తారు. ఏళ్ల క్రితం మరణించిన వ్యక్తుల వివరాల సేకరణ కష్టమవడంతోపాటు న్యాయపరమైన ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుత ఈ విధానంతో ఈ సమస్యలకు పరిష్కారం దొరకనుంది. జనన, మరణాల పత్రాలు రాని పక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సహా ఇతర చిక్కులకు దారితీసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం కుటుంబ సభ్యులు మీ-సేవలో రూ.45 రుసుం చెల్లించి రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పత్రాలు తీసుకునే వీలుంది. మరణించిన వ్యక్తి పేరుతో ఒక్కసారి ధ్రువపత్రం జారీ అయితే



ఎవరి ప్రమేయం లేకుండానే ఆసరా పింఛన్, రేషన్ బియ్యం, ఓటరు గుర్తింపు కార్డు రద్దవుతుంది. ఈ-పంచాయతీలు ఏర్పాటు చేసి కంప్యూటర్లు సరఫరా చేసినా.. వాటి నిర్వహణలో కార్యదర్శులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వలేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో కంప్యూటర్లు లేకపోగా, మరికొన్నింటిలో అంతర్జాల సౌకర్యం లేదు. ఇళ్ల నిర్మాణ అనుమతుల కోసం పల్లె వాసులు ఆన్‌లైన్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. తాజాగా జనన, మరణ ధ్రువీకరణ వినతులు ఇలానే వస్తున్నాయి. ఇప్పటికైనా కార్యదర్శులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తే పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది.

# అంచనాలకు మించి వరి సాగు



కరీంనగర్ మంకమ్మతోట: ఈ యాసంగిలో సైతం జిల్లా రైతులు వరి సాగు వైపే అధికంగా మొగ్గు చూపారు. గతేడాది ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. సందిగ్ధంలో కొందరు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లారు. ఈసారి అలాంటి ప్రకట న ఏమి చేయకపోవడంతో అంచనాలకు మించి వరి సాగు చేస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 2,46,893 ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం నమోదైంది. ఈ యాసంగిలో 2,44,000 వరకు వరి విస్తీర్ణం ఉండవచ్చని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేశారు. కానీ అంతకు మించి 2,54,015 ఎకరాల్లో ఇప్పటికే వరి సాగు చేశారు. మరికొన్ని చోట్ల ఇప్పటికీ సాగుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మొత్తంగా అధికారుల అంచనాలకు మించి ఇప్పటికే 7 వేల ఎకరాల వరకు పెరగగా, మరో పక్షం రోజుల్లో వేసే నాట్లతో కలిపి గతేడాదితో పోల్చితే పది వేల ఎకరాలు అధికంగా సాగయ్యే అవకాశముందని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది అధిక వర్షాలు పడడంతో జిల్లాలో భూగర్భ జలాలపై బెంగ లేదు. అంతేగాకుండా కాళేశ్వరం పంపులు తిరిగి పనిచేయడంతో కాలువల కింద పంటలు వేసుకునే వారందరిలో నీటి విడుదలపై భరోసా వచ్చింది. సాగుకు సరిపడా విద్యుత్తు సరఫరా విషయంలో కూడా పెద్దగా ఇబ్బందులుండవనే హామీతో రైతుల్లో సాగుపై మరింత భరోసా కల్గింది. గత రబీ సీజన్‌లో వచ్చిన వరి ధాన్యాన్ని మొత్తంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయడంతో రైతుల్లో కొనుగోళ్లపై ఉన్న అపోహలు తొలిగిపోయినట్లు అయింది. అంతేగాకుండా ప్రపంచ మార్కెట్‌లో వరికి డిమాండ్ ఉండడంతో రబీ ధాన్యాన్ని ప్రైవేట్‌గా మిల్లర్లు సైతం పోటీపడి కొనుగోలు చేశారు. ఈ పరిణామాలు రైతుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై నమ్మకాన్ని పెంచినట్లు అయింది. సంబంధిత వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ ద్వారా పంటల సాగు వివరాలను పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. రైతుల వారీగా నీటి వసతి, అందుబాటులో ఉన్న వనరులు, మార్కెటింగ్ సదుపాయం తదితర వివరాలనూ నమోదు చేస్తున్నారు.


# పచ్చి మిర్చి.. ఆదాయం జాస్తి



సిద్దిపేట:వరి పంటకు ప్రత్యామ్నాయంగా సన్నమిర్చి పంటను సాగు చేస్తూ చిన్నకోడూరు, నారాయణరావుపేట మండల రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. కూరగాయ పంటల వైపు అన్నదాతలు ఆసక్తి కనబరచాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరిచారు. రెండు మండలాలకు చెందిన పలువురు కర్షకులు సన్న మిర్చి సాగు చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు. వరికి పెట్టుబడి ఖర్చులు పెరిగాయి. తెగుళ్ల బారిన పడుతున్నాయి. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో గత కొద్ది సంవత్సరాలుగా మిర్చి వేస్తున్నారు. తక్కువ పెట్టుబడి, కొద్దిపాటి నీటితో అధిక విస్తీర్ణంలో పంట సాగు చేసుకునే అవకాశం ఉండటంతో గంగాపూర్, మాచాపూర్, విఠలాపూర్, చంద్లాపూర్, రామంచ, గుర్రాలగొంది, జక్కాపూర్, మల్యాలలో అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీనికి తుంపర సేద్య పరికరాలు అవసరం కావడంతో ప్రభుత్వం రాయితీపై అందజేస్తోంది. ప్రస్తుతం రెండు మండలాల్లో 750 ఎకరాల్లో సన్న మిర్చి వేస్తున్నారు. సన్న మిర్చి విక్రయించేందుకు గంగాపూర్, మాచాపూర్ గ్రామాల్లో ప్రభుత్వం ప్రత్యేక మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేసింది. ఇక్కడి నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్‌లో విక్రయిస్తుంటారు. ప్రస్తుతం గంగాపూర్ మార్కెట్‌కు 33 టన్నులు తీసుకొచ్చారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సిద్దిపేట ఉద్యాన శాఖాధికారి భాస్కర్‌రెడ్డి చెప్పారు. కొన్ని మండలాల్లోనే మిరపకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంకా పెరగాల్సి ఉంది. మార్కెట్ సౌకర్యం ఉండటంతో ధర పలుకుతోంది. దృష్టి పెడితే ఎకరాకు రూ.1.80 లక్షల ఆదాయం పొదవచ్చని ఆయన పేర్కొన్నారు. పది సంత్సరాలుగా మిర్చి పంట సాగు చేస్తున్నా. ఈ ఏడాది రెండు ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన. ఎకరాకు రూ.45 వేల వరకు ఖర్చు వచ్చింది. ఇప్పటి వరకు రెండు సార్లు మిరపకాయలను తెంపిన. గంగాపూర్ మార్కెట్‌లో అమ్మితే రూ.1.20 లక్షలు వచ్చాయి. ఖర్చులు పోనూ రూ.60 వేల వరకు ఆదాయం వచ్చింది. మరో ఎకరంలో రావాల్సి ఉంది. వరితో పోల్చితే దీనితోనే ఎక్కువ ఆదాయం. గ్రామంలో తోటి రైతులు మిర్చి పంట సాగు చేయడం చూసి గత 5 సంవత్సరాలుగా వేస్తున్న. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో సాగైంది. రెండు దఫాలుగా కాయలు తెంపి అమ్మిన. రూ.50 వేలు చేతికందింది.

# పలు పట్టణాల్లోనూ యధేచ్ఛగా నీటి చౌర్యం

కొత్తగూడెం :ఉభయ జిల్లాల్లోని నగర, పురపాలకాల్లో వేసవిలో నీటి ఎద్దడి నిత్య సమస్యగా మారుతుంది. కొన్ని కాలనీలతో పాటు శివారు ప్రాంతాల్లో ఇళ్లకు అరకొరగా మంచినీరు సరఫరా అవుతుంది. కుళాయిలపై ఆధారపడే పేదలు తరచూ తమ ఆవేదనను అధికారులకు విన్నవిస్తున్నా పరిష్కారం దొరకడం లేదు. కొందరు పై ప్రాంతాల వారు కుళాయిలకు విద్యుత్తు మోటార్లు బిగిస్తూ నీళ్లు తోడేస్తున్నారు. కొత్తగూడెం, పాల్వంచ వంటి పట్టణాలకు చెంతనే కిన్నెరసాని తాగునీటి పథకం, ఆపై 'మిషన్‌భగీరథ' జలాలు సరఫరా అవుతున్నా దాహార్తి తీరని పరిస్థితులున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఉభయ జిల్లాల్లోని పలు పట్టణాల్లోనూ నీటి చౌర్యం యథేచ్ఛగా జరుగుతోంది. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 69,520 కుళాయిలు ఉన్నాయి.సగటున ప్రతి వందలో 15కుళాయిలకు నేరుగా విద్యుత్తు మోటార్లు బిగిస్తున్నారని అనధికారిక అంచనా. దీని ప్రకారం నీటిని తోడేస్తున్న కనెక్షన్లు సుమారు 10వేల వరకు ఉంటాయని తెలుస్తోంది. నీటి సరఫరా సమయంలో జలాలను లాగేస్తుండటంతో చివరి ప్రాంతాల వారికి సన్నటి ధారలే దిక్కుగా మారుతున్నాయి. ఎక్కువగా మురికివాడలు, దిగువ మధ్యతరగతి వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో సమస్య ఉంది.కొందరు



తమ ఇళ్లలో బోర్లు ఉన్నా..ఉచితమే కదాని కుళాయి నీళ్లను తోడేస్తున్నారు. భారీ వాటర్ ట్యాంకులు నింపుకొంటున్నారు. నీటి చౌర్యంపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. సరఫరా సమయంలో వార్డుల్లో తనిఖీల నిర్వహణను పూర్తిగా మరిచారు. అక్రమ కుళాయిలనూ తొలగించే పరిస్థితి లేదు. ఫలితంగా పురపాలకంపైనా ప్రభావం పడుతోంది. కొందరు వ్యక్తులు స్థానిక పురపాలకాల సిబ్బంది సహకారంతోనే అక్రమంగా కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని.. ఆపై మోటార్లు సైతం బిగించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా ఈ సమస్యపై దృష్టిపెట్టి కఠిన చర్యలు తీసుకుంటేనే తాగునీటి వెతలు తప్పుతాయి.

# నిర్లక్ష్యం.. అభివృద్ధికి ఆటంకం

మెదక్: నిధుల లేమి.. కొరవడిన పర్యవేక్షణ.. సిద్ధం చేయని ప్రతిపాదనలు.. ఇవన్నీ అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. ఏళ్ల కిందట మంజూరైన నిధులతో చేపట్టిన పనుల పూర్తిపై దృష్టిసారించడం లేదు. కీలకమైన వలయ రహదారి విషయంలో అమాత్య ఇచ్చిన హామీ నెరవేరలేదు. నిజాం కాలంలో సుభాగా కొనసాగిన మెదక్ పట్టణం.. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా జిల్లా కేంద్రంగా ఆవిర్భవించింది. ప్రస్తుతం 21 మండలాలతో కొనసాగుతోంది. ప్రధాన రహదారి విస్తరణ చేపట్టడంతో కాస్త అభివృద్ధి కనిపిస్తోంది. అంతర్గత దారుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. జలజాలం పనులను సాకుగా చూపారు. ఎట్టకేలకు పనులు పూర్తయినా ఇంకా సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తికాలేదు. 2014 డిసెంబరులో స్థానిక పీఎన్ఆర్ ఇండోర్ మైదానంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఎం కేసీఆర్ ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో మెదక్‌కు బాహ్యవలయ రహదారిని ప్రకటించారు. ఎనిమిదేళ్లయినా ఒక్క అడుగు ముందుకు పడలేదు. మెదక్ మండలం మంబోజిపల్లి వరకు 765 (డి) జాతీయ రహదారి నిర్మాణం పూర్తయింది. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి వచ్చే భారీ వాహనాలు మెదక్ మీదుగా మహారాష్ట్ర, హైదరాబాద్‌కు వెళ్తుండటంతో రద్దీ ఉంటోంది. వేడుకలు నిర్వహణ, ఆందోళనలు చేపట్టినా వాహనాలు నిలిచిపోతున్నాయి. బాహ్యవలయ రహదారికి సర్వే చేసి హద్దులు గుర్తించి వదిలేశారు. స్థానిక పిట్లం,



గోసంద్రం చెరువులను కలిపి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.9 కోట్లు విడుదలయ్యాయి. 2014లో పనులు మొదలవగా కట్ట విస్తరణతో పాటు పటిష్టం, ఫుట్‌పాత్ వంటి పనులు చేపట్టారు. మురుగు కలవకుండా పిట్లం చెరువులో పైపులు బిగించారు. పచ్చదనం ఏర్పాటు, విద్యుత్తు దీపాలు, టైల్స్ వేయాల్సి ఉంది. ఆయా వనరుల కట్ట కయ్యలు పడి మట్టి కొట్టుకుపోతోంది. రెండింటిని అనుసంధానం చేసి హవేలిఘనపూర్ మండలం ముత్తాయికోట మార్గంలోని సంజీవయ్య కాలనీ వద్ద చౌరస్తా అభివృద్ధి చేస్తామన్న ప్రకటన కార్యరూపం దాల్చలేదు. 70 వేలకు పైగా జనాభా ఉండగా ఒక్క ఉద్యానం లేదు.

# ఇదేమి అంపైరింగ్.. కళ్లు కన్పించడం లేదా?

జోహన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికా-భారత్ మద్య జరిగిన మూడో టీ20లో అంపైర్ అల్లావుదీన్ పాలేకర్ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. దక్షిణాఫ్రికా బ్యాటర్ డేవిడ్ మిల్లర్ క్లియర్‌గా ఔటైనప్పటికి అంపైర్ నాటౌట్‌గా ప్రకటించడం అందరని షాక్‌కు గురిచేసింది.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 9 ఓవర్‌లో నాలుగో బంతిని ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా వేశాడు. ఈ క్రమంలో మిల్లర్ కట్ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. అయితే బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని నేరుగా వికెట్ కీపర్ జితేష్ శర్మ చేతికి వెళ్లింది. వెంటనే కీపర్‌తో పాటు బౌలర్ జడేజా గట్టిగా అప్పీల్ చేశారు. అయితే ఫీల్డ్ అంపైర్ అల్లావుదీన్ మాత్రం నాటౌట్ అంటూ తల ఊపాడు. అంపైర్ నిర్ణయం పట్ల జడ్డూతో పాటు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత రిప్లేలో సృష్టంగా బంతి బ్యాట్‌కు తాకినట్లు కన్పించింది. అయితే జడేజా వేసిన ఓవర్‌లో సాంకేతిక లోపం వల్ల డీఆర్ఎస్ అందుబాటులో లేదు. దీంతో ఔటయ్యే ప్రమాదం నుంచి మిల్లర్ తప్పించుకున్నాడు. ఒక వేళ్ల డీఆర్ఎస్ అందుబాటులో ఉండి



ఉంటే మిల్లర్ పెవిలియన్‌కు వెళ్లక తప్పేది కాదు. యాదృచ్ఛికంగా జడ్డు వేసిన ఓవర్ తర్వాత డీఆర్ఎస్ అందుబాటులో రావడం గమనార్హం. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్లు అంపైర్‌ను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇదేమి అంపైరింగ్‌రా బాబు.. కళ్లు కన్పించడం లేదా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# సచిన్ తరువాత ధోనీకి అరుదైన గౌరవం

## నంబర్ 7 జెర్సీపై బీసీసీఐ కీలక నిర్ణయం

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంటే ఇప్పటికీ క్రికెట్ అభిమానుల్లో యమక్రేజ్ ఉంటుంది. భారత్ జట్టు మైదానంలో క్లిష్ట సమయాల్లో ఉన్నప్పుడు క్రికెట్ వీక్షించేవారికి ఎంఎస్ ధోనీ గుర్తుకొస్తాడనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

ధోనీ ఉంటేనా.. అతని కెప్టెన్సీ మాయాజాలంతో మ్యాచ్ భారత్ వైపుకు తిప్పేవాడు అంటూ మ్యాచ్ వీక్షించే వారు ఇప్పటికీ చర్చించుకోవటం మనం చూస్తూనే ఉంటాం. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చిన ధోనీ ఐపీఎల్ లో తన కెప్టెన్సీ, బ్యాట్ తో క్రికెట్ ప్రేమికులను అలరిస్తున్నాడు. తాజాగా బీసీసీఐ మహేంద్ర సింగ్ ధోనీ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.

భారత్ క్రికెట్ లో దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ నంబర్ 10 జెర్సీకి చాలా ప్రాముఖ్యత ఉంది. జెర్సీ నంబర్ 10 అంటే సచిన్ గుర్తుకొస్తారు. జెర్సీ నెం. 7 అంటే మహేంద్ర సింగ్ ధోనీ గుర్తుకొస్తారు. సచిన్ టెండూల్కర్ రిటైర్మెంట్ తరువాత అతని జెర్సీ నంబర్ 10కి బీసీసీఐ రిటైర్మెంట్ ప్రకటించింది. సచిన్ పై ఉన్న గౌరవంతో భవిష్యత్ లో ఏ భారత క్రికెటర్ కు ఆ జెర్సీ నెంబర్ ను కేటాయించబోమని బీసీసీఐ అప్పట్లో చెప్పుకొచ్చింది. తాజాగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో నివేదిక ప్రకారం.. మహేంద్ర సింగ్ ధోనీకి బీసీసీఐ అదే గౌరవం ఇచ్చింది. యువ ఆటగాళ్లు, ప్రస్తుతం భారత జట్టు ఆటగాళ్లు ధోనీ



నంబర్ 7 జెర్సీని ఎంచుకోవద్దని బీసీసీఐ నిర్ణయించింది. దీంతో నవంబర్ 7 జెర్సీని కొత్త ఆటగాళ్లు పొందలేరు.

సచిన్ జెర్సీ నంబర్ 7కి రిటైర్మెంట్ ఇచ్చినట్లుగానే.. ధోనీ జెర్సీ నంబర్ 7కు రిటైర్మెంట్ ఇవ్వాలని పలువురు మాజీ క్రికెటర్లు గతంలో బీసీసీఐకి సూచించారు. ధోనీ అభిమానుల నుంచికూడా తరచూ ఇలాంటి డిమాండ్ వినిపిస్తోంది. తాజాగా బీసీసీఐ ధోనీకి అరుదైన గౌరవాన్ని కట్టబెట్టింది. ధోనీ జెర్సీ నంబర్ 7 రిటైర్ అవుతున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. భారత్ క్రికెట్ కు ధోనీ చేసిన సేవలకు గుర్తింపుగా ధోనీకి ఈ అరుదైన గౌరవాన్ని కట్టబెట్టింది. బీసీసీఐ తాజా నిర్ణయంతో ఇకమీదట భారత్ జట్టులోకి వచ్చే కొత్త కుర్రాళ్లెవరూ నంబర్ 7, నంబర్ 10 జెర్సీలను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండదు.

# వరల్డ్‌కప్‌లో కుదరలేదు

## ఈసారి సిరాజ్ సాధించేశాడు! పాపం రింకూ..

బెస్ట్ ఫీల్డర్ మెడల్ ప్రదానం చేసే సంప్రదాయాన్ని తిరిగి ప్రవేశపెట్టింది టీమిండియా శిక్షణా సిబ్బంది. అయితే, ఈసారి కాస్త పేరు మార్చి అమల్లోకి తెచ్చింది. సొంతగడ్డపై వన్డే ప్రపంచకప్-2023 సందర్భంగా.. ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ వినూత్న సంప్రదాయానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఐసీసీ టోర్నీ మ్యాచ్‌లలో అద్భుతమైన ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పిన ఆటగాళ్లకు డ్రెస్సింగ్‌రూంలో మెడల్ ఇవ్వడం ఆనవాయితీ చేశాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్ తదితరులు బెస్ట్ ఫీల్డర్ మెడల్ గెలుచుకోగా.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఏకంగా రెండుసార్లు పతకం అందుకున్నాడు. ఇక వరల్డ్‌కప్ సందర్భంగా ఇలా పతకాలు ప్రదానం చేయడం ఆటగాళ్లలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని.. అందుకే ద్వైపాక్షిక సిరీస్‌ల సందర్భంగా కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలనుకుంటున్నట్లు టి.దిలీప్ తెలిపాడు. ఈ నేపథ్యంలో ఇకపై 'ఇంపాక్ట్ ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్' పేరిట మెడల్ అందించనున్నారు. ఈ క్రమంలో సౌతాఫ్రికా పర్యటన నుంచే దీనిని అమలు చేయడం మొదలుపెట్టారు. ఇందులో భాగంగా.. టీ20 సిరీస్‌లో ఫీల్డింగ్ మెడల్ కోసం రింకూ సింగ్, యశస్వి జైశ్వాల్, మహ్మద్ సిరాజ్ నామినేషన్లలో నిలవగా.. హైదరాబాదీ పేసర్ సిరాజ్‌నే పతకం వరించింది. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఇంపాక్ట్ ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్



తొలి మెడల్ అందుకున్న సిరాజ్.. ఒలింపియన్స్ మాదిరి దానిని పంటితో కొరుకుతూ సెలబ్రేట్ చేసుకున్నాడు. వరల్డ్‌కప్ ఈవెంట్ నుంచి ఈ పతకం సాధించాలని తాపత్రయపడ్డానని.. ఇప్పటికీ తన కోరిక తీరిందని హర్షం వ్యక్తం చేశాడు. పట్టుదలగా ప్రయత్నిస్తే తప్పక ఫలితం లభిస్తుందనే మాట మరోసారి నిరూపితమైందని సిరాజ్ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. కాగా సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు సిరాజ్.

ఈ క్రమంలో మూడో మ్యాచ్‌లో అద్భుతరీతిలో ప్రొటిస్ ఓపెనర్, రెండో టీ20 హీరో రీజా హెన్రిక్స్‌ను రనౌట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. అయితే, ఈ మ్యాచ్‌లో సిరాజ్‌కు ఒక్క వికెట్ కూడా దక్కలేదు.

# దీపక్ హుడా 180... సంచలన ఇన్నింగ్స్ రికార్డులివే!

టీమిండియా బ్యాటర్ దీపక్ హుడా దేశవాళీ వన్డే టోర్నీలో దుమ్ములేపాడు. విజయ్ హజారే ట్రోఫీ-2023 సెమీ ఫైనల్లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కర్ణాటకతో గురువారం జరిగిన మ్యాచ్‌లో 128 బంతుల్లో 19 ఫోర్లు, ఐదు సిక్సర్లతో 180 పరుగులు సాధించాడు.

లక్ష్య ఛేదనలో రెండో బ్యాటర్‌గా

తద్వారా లిస్ట్-ఏ క్రికెట్‌లో అరుదైన ఘనతలు సాధించాడు. భారత్ తరఫున లిస్ట్- ఏ క్రికెట్‌లో లక్ష్య ఛేదనలో పృథ్వీ షా(123 బంతుల్లో 185 పరుగులు- నాటౌట్) తర్వాత అత్యధిక స్కోరు సాధించిన రెండో బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.

అదే విధంగా.. విజయ్ హజారే ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్(220), రవికుమార్ సమర్థ్(192), పృథ్వీ షా(185) తర్వాత అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా దీపక్ హుడా చరిత్రకెక్కాడు.

మాక్స్‌వెల్‌తో పాటు ఆ జాబితాలో

అంతేగాక.. లిస్ట్-ఏ చరిత్రలో ఛేజింగ్‌లో నంబర్ 4లో వచ్చి అత్యధిక స్కోరు చేసిన నాలుగో క్రికెటర్‌గా దీపక్ హుడా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్(201లి), అఫ్గనిస్తాన్ బ్యాటర్ సమీఉల్లా షెన్వారీ(192), బంగ్లాదేశ్‌కు చెందిన రకీబుల్ హసన్(190) తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు.

హరియాణాతో ఫైనల్లో రాజస్తాన్ అమీతుమీ

కాగా దీపక్ హుడా అద్భుత ఇన్నింగ్స్ కారణంగా విజయ్ హజారే



ట్రోఫీ దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నీలో రాజస్తాన్ జట్టు ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. కర్ణాటకతో రెండో సెమీఫైనల్లో రాజస్తాన్ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. కర్ణాటక నిర్దేశించిన 283 పరుగుల లక్ష్యాన్ని రాజస్తాన్ 43.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

కెప్టెన్ దీపక్ హుడా (128 బంతుల్లో 180బీ 19 ఫోర్లు, 5 సిక్స్‌లు) భారీ సెంచరీతో రాజస్తాన్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు. కరణ్ లాంబా (73 నాటౌట్‌బీ 7 ఫోర్లు)తో కలిసి దీపక్ నాలుగో వికెట్‌కు 255 పరుగులు జోడించడం విశేషం. అంతకుముందు కర్ణాటక 50 ఓవర్లలో 8 వికెట్లకు 282 పరుగులు చేసింది. శనివారం జరిగే ఫైనల్లో హరియాణాతో రాజస్తాన్ తలపడుతుంది.

# క్రికెట్ వద్దురా అయ్యా.. బేస్‌బాల్ ఎంచుకోండి

## పదేళ్ల కాంట్రాక్ట్‌కు రూ.5837 కోట్లు

మన దేశ క్రీడా హాకీ అయినా అత్యధిక గుర్తింపు ఉన్నది మాత్రం.. క్రికెట్‌కే. దేశంలో ఏ మూల చూసినా బ్యాట్, బాల్ చేత పట్టిన కుర్రాళ్లే కనిపిస్తారు కానీ, హాకీ స్టిక్ తో కనిపించేవారు చాలా అరుదు. క్రికెటర్ కావాలని, దేశాలని ఆడాలని కలలు కనే వర్ధమాన క్రికెటర్లు లక్షల మంది ఉన్నారు. ఒక్కసారి దేశానికి ప్రాతినిథ్యం వహిస్తే పేరుకు పేరు.. డబ్బుకు డబ్బు వస్తుండటమే అందుకు కారణం. గొప్ప క్రికెటర్ అయితే ఐపీఎల్ లాంటి లీగుల్లో కోట్లు కొల్లగొట్టొచ్చన్నది వారి తాపత్రయం. అలాంటి వారందరికి విస్మయాన్ని కలిగించే వార్త ఇది. గత సీజన్ లో ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఆసీస్ ఆల్?రౌండర్ కెమరూన్ గ్రీన్ కోసం రూ. 17 కోట్లు వెచ్చిస్తే అబ్బా అనుకున్నాం.. అదే, పంజాబ్ ఫ్రాంచైజీ ఇంగ్లాండ్ ఆల్?రౌండర్ సామ్ కరన్ కోసం రూ. 18 కోట్లు వెచ్చిస్తే అంత డబ్బు ఏం చేసుకుంటారా అని చర్చించుకున్నాం. ఇలా రెండెంకెల కోట్ల సంపాదనకే ఆశ్చర్యపోతే.. ఒక బేస్‌బాల్ క్రీడాకారుడు పదేళ్ల కాలానికి ఏకంగా 5వేల కోట్లు ఆర్జించాడు అంటే ఇంకెంత ఆశ్చర్యపోవాలో ఆలోచించండి. జపాన్ బేస్‌బాల్ ప్లేయర్ షోహీ ఒహ్తానీ ప్రపంచ క్రీడా చరిత్రలోనే అత్యధిక మొత్తం డీల్ అందుకున్నాడు. గతంలో అర్జెంటినా ఫుట్ బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ కోసం బార్సిలోనా జట్టు నాలుగేళ్లకుగాను 67.4 కోట్ల డాలర్ల(సుమారు రూ.5600 కోట్లు)కు ఒప్పందం కుదుర్చుకోగా..





ఒహ్తానీ ఆ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ బేస్‌బాల్ ప్లేయర్ కోసం లాస్ ఏంజిల్స్ డాడ్జర్స్ టీమ్ ఏకంగా 70 కోట్ల డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ.5837 కోట్లు)కు పదేళ్ల కాలానికి ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ క్రీడా చరిత్రలో ఇది అతి పెద్ద డీల్ అని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ఒక్క డీల్‌తో ఒహ్తానీ ప్రపంచంలో అత్యధిక మొత్తం సంపాదిస్తున్న అథ్లెట్ల జాబితాలో చేరిపోయాడు.

ఆరేళ్లుగా లాస్ ఏంజిల్స్ ఏంజిల్స్ జట్టుకు ఆడుతున్న ఒహ్తానీ కాంట్రాక్ట్ ఈ మధ్యే పూర్తయ్యింది. అప్పటినుంచి అతన్ని చేజిక్కించుకునేందుకు ఫ్రాంచైజీల మధ్య బిడ్డింగ్ వార్ నడుస్తుండగా.. చివరికు లాస్ ఏంజిల్స్ డాడ్జర్స్ టీమ్ అతన్ని భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. అందువల్ల ఇకనైనా క్రికెట్ ఒక్కటే క్రీడ కాదని గుర్తించి హాకీ, ఫుట్ బాల్, బేస్‌బాల్ వంటి ఇతర క్రీడల వైపు దృష్టి సారించండి.

# గాయంతో మైదానాన్ని వీడిన సూర్య..

సిరీస్ సమం చేయాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో భారత్ ఆటగాళ్లు చెలరేగిపోయారు. 106 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి దక్షిణాఫ్రికాను చిత్తు చేశారు.


తద్వారా టీ20 సిరీస్ ను సమం చేశారు. గురువారం దక్షిణాఫ్రికాతో మూడో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి సఫారీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. నిర్ణయాత్మక మ్యాచ్ లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. కేవలం 56 బంతుల్లోనే 100 పరుగులు చేశాడు. ఇందులో ఏడు ఫోర్లు, 8 సిక్సులు ఉన్నాయి. అయితే.. భారత్ ఫీల్డింగ్ సమయంలో గాయం కారణంగా సూర్య మైదానాన్ని వీడాడు. టీమిండియా ఫీల్డింగ్ సమయంలో మూడో ఓవర్లో సూర్య గాయంతో మైదానాన్ని వీడాడు. మహ్మద్ సిరాజ్ వేసిన మూడో ఓవర్లో సఫారీ బ్యాటర్ రీజా హెండ్రిక్స్ కొట్టి షాట్ ను ఆపి బంతిని విసిరే సమయంలో అతను బ్యాలెన్స్ కోల్పోయాడు. దీంతో సూర్యకు చీలమండకు గాయమైంది. మైదానం నుంచి స్వతహాగా బయటకు వెళ్లే పరిస్థితిలేక పోవటంతో సహాయకులు సూర్యను ఎత్తుకొని మైదానం బయటకు తీసుక్లెరు. ఆ తరువాత మ్యాచ్ పూర్తయ్యే వరకు మైదానంలోకి అడుగు పెట్టలేదు. అయితే, సూర్యకు తీవ్రగాయమైనట్లు అభిమానులు ఆందోళన చెందారు. మ్యాచ్ అనంతరం సూర్య



మాట్లాడుతూ గాయం తీవ్రతపై వివరాలు వెల్లడించారు.

మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ.. నేను బాగున్నాను.. నేను నడవ గలుగుతున్నానని చెప్పాడు. నాకు అయిన గాయం తీవ్రమైనది కాదు.. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పాడు. ఈ మ్యాచ్ లో వంద స్కోర్ చేయడంపై ప్రశ్నించగా.. వంద స్కోర్ చేయడం అద్భుతంగా ఉంది. ముఖ్యంగా మేము అనుకున్నట్లుగానే ఎలాంటి ఆందోళన లేకుండా బ్యాటింగ్ చేశాం. జట్టులోని మిగిలిన ప్లేయర్స్ అద్భుత ప్రతిభ కనబర్చారు. కుల్దీప్ బౌలింగ్ బాగాచేశాడు. అతను ఎప్పుడూ సంతోషంగా లేడు.. ఎప్పుడూ వికెట్ల ఆకలితో ఉంటాడు. ఇది అతని పుట్టినరోజున ఒక మంచి స్వీయ బహుమతి అని సూర్యా అన్నారు.

# ఛేదించగల లక్ష్యమే.. వాళ్లు బ్యాటింగ్ చేసినపుడు మాత్రం




టీమిండియా చేతిలో ఘోర ఓటమి తమను నిరాశకు గురిచేసిందని సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ అన్నాడు. స్థాయికి తగ్గట్లు రాణించి ఉంటే లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించేవాళ్లమేనని పేర్కొన్నాడు. కాగా మూడో టీ20లో భారత జట్టు సౌతాఫ్రికాను చిత్తుగా ఓడించిన విషయం తెలిసిందే. జొహన్నస్‌బర్గ్‌లోని వాండరర్స్ వేదికగా గురువారం నాటి మ్యాచ్‌లో టాస్ ఓడిన టీమిండియా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్(41 బంతుల్లో 60), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(56 బంతుల్లో 100) అద్భుతంగా రాణించారు. వీరిద్దరి హీరోచిత ఇన్నింగ్స్ కారణంగా.. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 201 పరుగుల స్కోరు సాధించింది. ఈ క్రమంలో భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. పేసర్లు ముకేశ్ కుమార్, అర్ష్‌దీప్ ఒక్కో వికెట్ తీయగా.. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రెండు వికెట్లు పడగొట్టాడు. అయితే, మరో స్పిన్నర్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మొత్తంగా 2.5 ఓవర్లు బౌలింగ్ చేసిన ఈ బర్త్‌డే బాయ్ పదిహేడు పరుగులిచ్చి.. ఏకంగా ఐదు వికెట్లు కూల్చాడు. ఇలా భారత బౌలర్ల విజృంభణ కారణంగా ఆతిథ్య సౌతాఫ్రికా 13.5 ఓవర్లలో 95 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. దీంతో ఏకంగా 106 పరుగుల తేడాతో భారీ పరాజయాన్ని చవిచూసింది.

# అండర్ 19 ప్రపంచకప్ కు

## సిరిసిల్ల జిల్లా వాసి ఎంపిక

ఇండియా అండర్-19 వరల్డ్ కప్ జట్టులో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ కు చెందిన క్రికెటర్ ఎరవెల్లి అవనీష్ రావు ఎంపికయ్యాడు. హైదరాబాద్ జట్టు లో అండర్-14, అండర్-16 స్థాయిలో ఆడిన అవనిష్ రావు తన ప్రతిభతో అండర్-19 జట్టుకు ఎంపికయ్యాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అవనీష్ ప్రతిభను గుర్తించి చాలెంజర్స్ టోర్నీకి ఎంపిక చేసింది.

అలాగే ఇండియా అండర్ -19 'ఏ' జట్టులో అవనిష్ రావు బ్యాట్ మెన్, వికెట్ కీపర్ గా రాణించాడు. అత్యధిక పరుగులు సాధించి భారత సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. ప్రస్తుతం దుబాయ్ లో ఆసియాకప్ లో ఆడుతున్న అవనిష్ దక్షిణాఫ్రికాలో డిసెంబర్ 19 నుంచి జరిగే ఇండియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ ట్రై సిరీస్ కు ఎంపికయ్యాడు. అలాగే జనవరి 19 నుంచి దక్షిణాఫ్రికాలో జరిగే అండర్-19 వరల్డ్ కప్ కు ఎంపికయ్యాడు. అవనిష్ తల్లిదండ్రులు లక్ష్మణ్ రావు, సుష్మ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అరంగేట్ర మ్యాచ్‌లోనే అదుర్స్

శుభా సతీష్.. భారత మహిళల క్రికెట్‌లో ప్రస్తుతం మార్మోగుతున్న పేరు. ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైకతో భారత్ తరపున అంతర్జాతీయ అరంగ్రేటం చేసిన శుభా..

తన అద్భుత ప్రదర్శనతో అందరిని అకట్టుకుంది. తన తొలి మ్యాచ్‌తోనే భారత మహిళల క్రికెట్‌లో చరిత్ర సృష్టించింది. టెస్టు క్రికెట్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ చేసిన రెండో భారత మహిళా క్రికెటర్‌గా శుభా రికార్డులకెక్కింది. కేవలం 49 బంతుల్లోనే శుభా సతీష్ హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకుంది. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో 76 బంతులు ఎదుర్కొన్న శుభా 13 ఫోర్లతో 69 పరుగులు చేసింది. అయితే తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతుందన్న భయం ఎక్కడ కూడా శుభా ఇన్నింగ్స్‌లో కన్పించలేదు. అంతేకాకుండా ఇంగ్లండ్ వంటి పటిష్ట జట్టు బౌలర్లకు ఆమె చుక్కలు చూపించింది. స్మృతి మంధాన, షఫాలీ వర్మ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట శుభా.. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి భారత్ 428 పరుగుల భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఇక అరంగేట్రంలోనే అదరగొట్టిన శుభా సతీష్‌ను భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ సైతం ప్రశంసించింది.

ఈ క్రమంలో ఎవరీ శుభా సతీష్ అని నెటిజన్లు గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. ఎవరీ శుభా సతీష్?

24 ఏళ్ల శుభా సతీష్ మైసూర్‌లోని ఓ మిడిల్‌క్లాస్ కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. శుభాకు తన చిన్నతనం నుంచే క్రికెట్‌పై మక్కువ ఎక్కువ.

ఈ క్రమంలో ఆమె తండ్రి కూడా తనకు సపోర్ట్‌గా నిలిచి భారత జట్టు జెర్సీ ధరించడంలో కీలక పాత్ర పోషించాడు. 2014 చివరిసారిగా భారత మహిళ జట్టు స్వదేశంలో టెస్టు మ్యాచ్ ఆడేటప్పుడు శుభా సతీష్ అప్పుడప్పుడే క్రికెట్ మెళుకులు నేర్చుకుంటుంది. అప్పటికి శుభా సతీష్ వయస్సు కేవలం 15 ఏళ్ల మాత్రమే. అయితే యాదృచ్ఛికంగా మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత భారత్ తమ తదుపరి స్వదేశీ టెస్టు మ్యాచ్‌తో శుభా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టింది. కాగా ఆమె అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదగడంలో కోచ్ రజత్‌ది కూడా ముఖ్య పాత్ర. మైసూరులోని బౌలౌట్ క్రికెట్ అకాడమీలోనే క్రికెటర్‌గా సతీష్ ఓనమాలు నేర్చుకుంది.

ఈ అకాడమీలో కోచ్ రజత్ ఆమెను ఒక మంచి క్రికెటర్‌గా తీర్చిదిద్దాడు. కాగా దేశీవాళీ క్రికెట్‌లో కూడా శుభా సతీష్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. మహిళల సీనియర్ వన్డే ట్రోఫీ 2021-22 సీజన్‌లో కర్ణాటక తరపున సెకెండ్ లీడింగ్ రన్ స్కోరర్‌గా శుభా నిలిచింది. ఏడు మ్యాచ్‌ల్లో 43.83 సగటుతో 263 చేసింది. దేశీవాళీ



క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తుండడంతో ఆమెకు తొలిసారి మహిళల ప్రీమియర్ లీగ్ కాంట్రాక్ట్ దక్కింది. డబ్ల్యూపీఎల్-2024 సీజన్‌కు సంబంధించిన వేలంలో సతీష్‌ను రూ.10 లక్షలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సొంతం చేసుకుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**